

ఆన్‌లైన్ బేరాల వెనుక ఉన్న అసలు రంగు ఇదే!


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




పూర్తి ఆరోగ్యంగా మొజ్తాబా ఖమేనీ..


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 65 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 02-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పవనన్నా ఇది మనందరి విజయం



- డిప్యూటీ సీఎం ప్రశంసలకు లోకేష్ స్పందన
- ఏపీలో నిన్న పదో తరగతి ఫలితాలు విడుదల
- గతేడాది కంటే మెరుగ్గా ఫలితాలు
- పదో తరగతి ఫలితాలపై లోకేష్ ను ప్రశంసించిన పవన్
- ధన్యవాదాలు తెలిపిన లోకేష్
- కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే మెరుగైన ఫలితాలని వెల్లడి
- విద్యాశాఖను దేశానికే ఆదర్శంగా నిలుపుతామని హామీ

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించినందుకు రాష్ట్ర - మిగతా 2 లో

## ఏపీ టెన్త్ రిజల్ట్స్ నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు



- పదో తరగతి ఉత్తీర్ణులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వ సంస్కరణ వల్లే మెరుగైన ఫలితాలు వచ్చాయని వ్యాఖ్య
- విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ప్రణాళికలను ప్రశంసించిన పవన్
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంపై హర్షం
- విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులకు, అధికారులకు అభినందనలు

ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం - మిగతా 2 లో

# వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉంది

- మేడే కార్యక్రమం వేదికగా వైసీపీపై సీఎం తీవ్ర విమర్శలు
- అది వైసీపీ కాదు గొడ్డలి పార్టీ అని ఎద్దేవా
- ఎన్నికల హామీ మేరకు విద్యుత్ ఛార్జీల తగ్గింపు
- పవన్, లోకేష్‌ల పనితీరుపై సీఎం ప్రశంసలు
- ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచే నివేదికలు స్వీకరిస్తామని ప్రకటన





అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఏర్పాటు చేసిన 'ప్రజా వేదిక' సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై తీవ్రస్థాయిలో

## ట్రంప్‌ను 'చిన్నారుల హంతకుడు'గా అభివర్ణించిన ఇరాన్

- నష్టపరిహారం చెల్లించి, తమ ప్రాంతం విడిచి వెళ్లాలని అమెరికాకు డిమాండ్
- బలప్రయోగం చేస్తే కఠినమైన చెంపదెబ్బ తప్పదని తీవ్ర హెచ్చరిక
- ఇటీవల దాడులకు ప్రతీకారంగానే ఇరాన్ ఘాటు వ్యాఖ్యలు
- కాల్పుల విరమణ కొనసాగుతున్నా పెరుగుతున్న మాటల యుద్ధం



పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, ఇరాన్, అమెరికా మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. - మిగతా 2 లో

## జెఫ్రీ ఎప్‌స్టీన్ సూసైడ్ నోట్... ఏడేళ్లుగా రహస్యం!

- జెఫ్రీ ఎప్‌స్టీన్ ఆత్మహత్యకు ముందు రాసిన సూసైడ్ నోట్ వెలుగులోకి
- గత ఏడేళ్లుగా ఈ నోట్‌ను ఫెడరల్ కోర్టులో రహస్యంగా ఉంచిన వైనం
- జైలులోని తోటి ఖైదీ వద్ద ఈ లేఖ లభ్యమైనట్లు వెల్లడి
- నోట్‌ను బహిర్గతం చేయాలంటూ కోర్టును ఆశ్రయించిన న్యూయార్క్ టైమ్స్



అమెరికాలో సంచలనం సృష్టించిన లైంగిక నేరగాడు, వివాదాస్పద ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ జైలులో ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసినట్లుగా భావిస్తున్న ఒక సూసైడ్ నోట్‌ను గత ఏడేళ్లుగా అత్యంత రహస్యంగా ఉంచినట్లు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో వెల్లడించింది. ఈ నోట్‌ను - మిగతా 2 లో

## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర

తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ



- మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ
- ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక
- రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ

వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం - మిగతా 2 లో

# మరోసారి చిక్కుల్లో విజయ్

- చర్యలు తీసుకోవాలని ఈసీ, పోలీసులకు బాలల కమిషన్ సిఫార్స్?
- ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు
- నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణలు





తమిళగ వెట్రి కళగం (ఒఎఖ) అధ్యక్షుడు విజయ్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. విజయ్?పై చర్యలు తీసుకోవాలని తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఒచీూజాజ=) పోలీస్? శాఖతో పాటు ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. పిల్లలను భావోద్వేగపరంగా ప్రేరేపించి, ఒఎఖకి ఓటు వేసేలా తమ తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చేలా చేసి వారిని ఓట్లు సేకరించే సాధనంగా విజయ్ ఉపయోగించుకున్నారని కమిషన్ పేర్కొంది. ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణల నేపథ్యంలో కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. "ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ చట్టాల ప్రకారం పిల్లలను సహాయకులుగా లేదా సామాన్య ప్రజలను చేరుకోవడానికి ఒక మాధ్యమంగా ఉపయోగించడం నిషేధం. ఈ విషయంలో తమిళ వెట్రి కళగం నాయకుడు జోసెఫ్ విజయ్, ఆయన ప్రచార విభాగం తమ రాజకీయ

## కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి స్పందించిన మల్లికార్జున ఖర్గే



- సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారని వ్యాఖ్య
- పార్టీ అధిష్ఠానం కూడా త్వరలో ఈ అంశంపై చర్చిస్తుందన్న ఖర్గే
- తాను సీఎం కావడానికి ఆ కుర్చీ ఖాళీగా లేదని వ్యాఖ్య

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే మరోసారి స్పందించారు. - మిగతా 2 లో

## రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరిట పార్టీ స్థాపించిన కవిత
- పేరు మార్పుతో టీఆర్ఎస్ కు ఈసీ ఆమోదం
- రేపు (శనివారం) 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొననున్న కవిత
- హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం
- తెలంగాణ భవిష్యత్‌పై పార్టీ విజన్, రోడ్‌మ్యాప్‌ను వివరిస్తానని ప్రకటన
- కొత్త పార్టీ ఏర్పాటు తర్వాత కవిత తొలిసారి మీడియా ముందుకు!



కొత్తగా ఏర్పాటైన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా ముందుకు రానున్నారు. మే 2వ తేదీ (శనివారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగే 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. - మిగతా 2 లో

## వాణిజ్య సిలిండర్ ధరల పెంపు

ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

- అంతిమంగా సామాన్యుడిపై భారం పడుతుందని ఆందోళన
- హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులకు ఆర్థిక భారమన్న మంత్రి
- ఎన్నికల తర్వాత ధరల పెంపు మోసం చేయడమేనని వ్యాఖ్య



కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడం వల్ల ఆ ప్రభావం అంతిమంగా సామాన్యుడిపై పడుతుందని తెలంగాణ - మిగతా 2 లో

## మేడే వేళ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు

# సీఎం రేవంత్ రెడ్డి మరో శుభవార్త.!

- తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు మేడే వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది.
- దీంతో కార్మికులు ఉబ్బి తబ్బిబ్బైపోతున్నారు.
- ముఖ్యంగా ప్రభుత్వం ఆర్టీసీని అన్ని రకాలుగా ఆదుకుంటామని స్పష్టం చేసింది
- కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరంలేదని చెప్పింది.





మేడే వేళ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి మరో శుభవార్త.!. దేశ వ్యాప్తంగా ఎక్కడ చూసిన మేడే సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ క్రమంలో తెలంగాణలో కూడా

## రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఈ కార్యక్రమాన్ని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంపై కవిత స్పందిస్తూ, తన కొత్త పార్టీని విజయవంతంగా ప్రారంభించిన అనంతరం జర్నలిస్టులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించిన తమ పార్టీ సమగ్ర దార్శనికతను, రాష్ట్ర ప్రగతి కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా పంచుకుంటానని ఆమె పేర్కొన్నారు. కొత్త పార్టీని స్థాపించిన తర్వాత కవిత తొలిసారిగా అధికారికంగా మీడియా సమావేశంలో పాల్గొంటుండటంతో ఈ కార్యక్రమానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. తెలంగాణ అభివృద్ధిపై ఆమె ప్రకటించబోయే ప్రణాళికలు, పార్టీ విధానాలు ఎలా ఉండబోతున్నాయనే విషయంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

## పవనన్నా... ఇది మనందరి విజయం

మొదటిపేజీ తరువాయి - విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. "పవనన్నా ఇది మనందరి విజయం" అంటూ వినమ్రంగా బదులిచ్చారు. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ, ప్రభుత్వం సమష్టిగా కృషి చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. పవన్ కల్యాణ్ ప్రోత్సాహం, అందరి సహకారంతో ఏపీ విద్యాశాఖను దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుతానని లోకేష్ స్పష్టం చేశారు. అంతకుముందు, పదో తరగతి ఫలితాలపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విద్యాశాఖలో మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని, కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే అద్భుత ఫలితాలు వచ్చాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం పెరిగిందని పవన్ గుర్తుచేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8 శాతం నుంచి 78.39 శాతానికి పెరగడం శుభపరిణామమన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు అమలు చేసిన 100 రోజుల ప్రణాళిక వంటివి సత్ఫలితాలనిచ్చాయని ఆయన వివరించారు. ఈ విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు పవన్ అభినందనలు తెలియజేశారు.

## ట్రంప్‌ను 'చిన్నారుల హంతకుడు'గా అభివర్ణించిన ఇరాన్

మొదటిపేజీ తరువాయి - ఇరాన్ అధ్యక్ష కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారి సయ్యద్ మెహదీ తబాతబాయి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను 'పిల్లల హంతకుడు' అని సంబోధిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా వెంటనే తమకు నష్టపరిహారం చెల్లించి, ఈ ప్రాంతం విడిచి వెళ్లిపోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, అమెరికా చౌకబారు మైండ్ గేమ్స్, వాక్చాతుర్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. "శాంతి, స్నేహాన్నే ఇరాన్ ఎల్లప్పుడూ కోరుకుంటుంది. కానీ, ఎవరైనా మాతో బలప్రయోగం చేసే భాషలో మాట్లాడితే, వారికి కఠినమైన చెంపదెబ్బ తప్పదు" అని ఆయన హెచ్చరించారు. "పిల్లల హంతకుడు తవ్విన గొయ్యి నుంచి అమెరికా అధికారులు బయటపడి, తమ దేశానికి తిరిగి వెళ్లాలి" అని తబాతబాయి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణకు ముందు అమెరికా, ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో పౌరులు మరణించారని ఇరాన్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, మినాబ్‌లోని ఓ పాఠశాలపై జరిగిన దాడిలో వంద మందికి పైగా బాలికలు మరణించారని ఇరాన్ చెబుతోంది.

## ఏపీ టెన్త్ రిజల్ట్స్ నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి - పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్-టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## వాణిజ్య సిలిండర్ ధరల పెంపు

మొదటిపేజీ తరువాయి - రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.993 పెంచారని, దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, వీధి వ్యాపారులు, బేకరీలపై పెను భారం పడుతుందని అన్నారు. ఇది సామాన్యులకు ఆర్థిక భారమే అన్నారు. ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడమంటే ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఈరోజు భారీగా పెరిగిన విషయం తెలిసిందే.

## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర

మొదటిపేజీ తరువాయి - మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు. నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

## కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి స్పందించిన మల్లికార్జున ఖర్గే

మొదటిపేజీ తరువాయి - కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉండబోదని తెలిపారు. నాయకత్వ సమస్యపై నెలకొన్న గందరగోళాన్ని పార్టీ అధిష్ఠానం కూడా త్వరలోనే నివృత్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారని, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండవచ్చని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు తనను, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. లోక్ సభలో ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సరైన సమయంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మల్లికార్జున ఖర్గే ముఖ్యమంత్రి పదవి చేపడితే స్వాగతిస్తామని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర అన్నారు. ఈ ప్రకటనపై కూడా ఖర్గే స్పందించారు. ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీగా లేదని, కాబట్టి అలాంటి చర్చకు తావులేదని స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రి కావాలని జి. పరమేశ్వరకు ఉండవచ్చు, మీరు (విలేకరులు) స్వాగతించవచ్చు, ఎవరైనా అంగీకరించవచ్చు కానీ ఈ విషయాలను నిర్ణయించేది సోనియా గాంధీ అని తెలిపారు.

# వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉంది

మొదటిపేజీ తరువాయి - విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఉన్నది వైసీపీ కాదని, అదో గొడ్డలి పార్టీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని, వైసీపీ అధినేతకు మానసిక సమస్యలు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. తాము ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను రెండు గంటల్లో కూల్చివేయడమే వారి విధ్వంసకర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే, ఆ పార్టీ అధికారంలోకి వచ్చి విధ్వంసం సృష్టించిందని మండిపడ్డారు. గడచిన 22 నెలలుగా తమ కూటమి ప్రభుత్వం.. గత పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తెచ్చేందుకు కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఛార్జీలు పెంచబోమని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజలపై ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపిందని ఆయన గుర్తుచేశారు. తమ ప్రజా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజలిచ్చే సహకారమే తమకు పెద్ద శక్తి అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాముల పనితీరును సీఎం అభినందించారు. పంచాయతీరాజ్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మార్పులు తీసుకొచ్చారని, విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ సంస్కరణలు అమలు చేసి పదో తరగతిలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించేలా చేశారని ప్రశంసించారు. ఇక నుంచి ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచి నేరుగా సమాచారం తీసుకుంటానని కీలక ప్రకటన చేశారు. తాను టీమ్ లీడర్‌గా ఉన్నానని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని హితవు పలికారు. అంతకుముందు, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# జెఫ్రీ ఎప్‌స్టీన్ సూసైడ్ నోట్... ఏడేళ్లుగా రహస్యం!

మొదటిపేజీ తరువాయి - బహిర్గతం చేయాలని కోరుతూ ఆ పత్రిక కోర్టును ఆశ్రయించడంతో ఈ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఎప్‌స్టీన్ మృతిపై దర్యాప్తులో ఈ లేఖ కీలకం కానుందని నిపుణులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... ఎప్‌స్టీన్ 2019 ఆగస్టులో మాన్‌హాటన్ కరెక్షనల్ సెంటర్‌లోని తన గదిలో మరణించిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఘటనకు కొన్ని వారాల ముందు జులై నెలలో అతను మొదటిసారి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ సమయంలో అతని సెల్‌మేట్, పలు హత్య కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న మాజీ పోలీస్ అధికారి నికోలస్ టార్టాగ్లియోన్‌కు ఈ నోట్ దొరికింది. వారిద్దరి గదిలోని ఒక పుస్తకంలో, పసుపు రంగు కాగితంపై 'ఇక వీడ్కోలు చెప్పే సమయం వచ్చింది' అని రాసి ఉన్నట్లు టార్టాగ్లియోన్ గుర్తించాడు. తనపై దాడి చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడని ఎప్‌స్టీన్ ఆరోపిస్తాడేమోనన్న భయంతో, టార్టాగ్లియోన్ ఆ నోట్‌ను జైలు అధికారులకు కాకుండా నేరుగా తన న్యాయవాదులకు అప్పగించాడు. వారు దాని ప్రామాణికతను నిర్ధారించుకున్నారని చెబుతున్నప్పటికీ, ఆ తర్వాత టార్టాగ్లియోన్ కేసును విచారిస్తున్న ఫెడరల్ జడ్జి ఆ నోట్‌ను సీల్ చేసి, గోప్యంగా ఉంచాలని ఆదేశించారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇప్పటివరకు ఎప్‌స్టీన్ మృతిపై దర్యాప్తు చేస్తున్న అధికారులు గానీ, న్యాయ శాఖ గానీ ఈ నోట్‌ను పరిశీలించలేదు. ఈ నోట్‌కు టార్టాగ్లియోన్ కేసుతో సంబంధం లేదని, ఎప్‌స్టీన్ చివరి రోజుల్లోని మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవడానికి, అతని మృతిపై దర్యాప్తులో ఇది కీలకమైన ఆధారమని న్యూయార్క్ టైమ్స్ వాదిస్తోంది. అందుకే దానిని బహిర్గతం చేయాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రపంచంలోని అత్యంత శక్తిమంతులతో ఎప్‌స్టీన్ నెరిపిన లైంగిక నేరాల నెట్‌వర్క్‌కు సంబంధించిన వేలాది పత్రాలు ఇటీవల బయటకు వస్తున్న నేపథ్యంలో ఈ సూసైడ్ నోట్ ఉదంతం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఫెడరల్ సెక్స్ ట్రాఫికింగ్ ఆరోపణలపై విచారణ ఖైదీగా ఉండగానే ఎప్‌స్టీన్ మరణించడం అప్పట్లో జైలు భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.

## మేడే వేళ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి మరో శుభవార్త.!.

మొదటిపేజీ తరువాయి - కార్మికులు మేడే వేడుకల్ని జరుపుకున్నారు. ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ జాక్ తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మెను చేపట్టింది. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఆర్టీసీ కార్మికులు డిమాండ్లపై దిగొచ్చి వారి సమస్యల్ని పరిష్కరించింది. మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు మెరుపు ధర్నాను చేపట్టారు. నర్సంపేట్ కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మరో ఇద్దరు ఆర్టీసీ సిబ్బంది ఆత్మహత్యకు యత్నించారు. ఫైనల్ గా ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ప్రభుత్వం దిగొచ్చింది. ఈ క్రమంలో మేడే వేళ ఆర్టీసీ కార్మికులకు మరో శుభవార్త చెప్పింది. ముఖ్యంగా.. సమ్మె కాలంకు మూడు రోజుల పాటు వేతనంతో కూడిన సెలవు దినంగా పరిగణించింది. అంతే కాకుండా.. కేసుల ఎత్తివేతకు సీఎం రేవంత్ రెడ్డి సైతం అంగీకరించారు. ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు చేసిన విజ్ఞప్తి మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ అహంకారం వల్లే నేతలు బైటకు పోతున్నారు.!. మాజీ సీఎంపై కడియం శ్రీహరి సెన్సెషనల్ కామెంట్స్.. మేడే వేళ దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేసి కార్మికులకు ఊహించని శుభవార్త చెప్పారు. మరో వైపు కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమాను సైతం అమలు చేశామన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల చొప్పున బోనస్ ఇచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం పట్ల ఆర్టీసీ జాక్ హర్షం వ్యక్తం చేసింది..

# మరోసారి చిక్కుల్లో విజయ్



మొదటిపేజీ తరువాయి - పార్టీని సామాన్య ప్రజలకు చేరవేయడానికి పిల్లలను సహాయకులుగా, మాధ్యమంగా చాలా చాకచక్యంగా ఉపయోగించుకున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఏమాత్రం అనుమతించే వ్యూహం కాదు. ఈ క్రమంలోనే ఆయన బాలల న్యాయ (సంరక్షణ, రక్షణ) చట్టం, 2015లోని సెక్షన్లు 75, 83లను ఉల్లంఘించారు. అందువల్ల, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు విజయ్‌పై అధికారిక విచారణ జరపాలి.

**తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్**

మరోవైపు పిల్లలను రెచ్చగొట్టే విధంగా ఉన్న విజయ్ ప్రసంగాలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, యూట్యూబ్‌లో ప్రచారం అవుతున్నాయని బాలల కమిషన్ గుర్తుచేసింది. అలాంటి కంటెంట్‌ను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. "అయితే, పెద్దలు ఇలాంటి చట్టపరమైన ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుంది. కానీ పిల్లలకు చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన ఉండే అవకాశం లేదు. అందువల్లే, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ విజయ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది." అని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్? పేర్కొంది. 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీవీకే పార్టీ జోరుగా ప్రచారం చేసింది. ఈ క్రమంలోనే ఓ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ౨ఎఖ అధినేత విజయ్, పిల్లలు తమ తల్లిదండ్రులను 'ఈల' (ఔష్ట్రఉర్శ్రీవ) గుర్తుకు ఓటు వేయమని చెప్పాలంటూ సూచించారు. ఈ ప్రసంగం తర్వాత విజయ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివిధ వర్గాల నుంచి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు తీవ్రమయ్యాయి. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్లలను ప్రేరేపించడం చట్టవిరుద్ధమైన చర్య అని విమర్శలు వచ్చాయి.

**ఆలయాలను సందర్శిస్తున్న విజయ్**

ఇదిలా ఉండగా ఎన్నికల ముగిసిన తర్వాత సినీనటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ వరసగా దేవాలయ పర్యటనలు చేస్తున్నారు. బుధవారం మహారాష్ట్రలోని ప్రసిద్ధ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. షిర్డీ చేరుకున్న ఆయనకు ఆలయ పూజారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. సాయిబాబా ఆలయంలో విజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా సమాధిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట టీవీకే పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. ఈనెల 23న ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం విజయ్ ప్రార్థనలు చేశారని టీవీకే వర్గాలు తెలిపాయి. విజయ్ రాకతో షిర్డీ ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. తమ అభిమాన నటుడిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, అభిమానులు అక్కడికి చేరుకున్నారు. అంతకుముందు తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా తిరుచెందూరులో ఉన్న ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు విజయ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి ఆయుధమైన బల్లెం, శాలువాతో విజయ్‌ను సత్కరించారు. స్వామి నిజరూప దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టీవీకే ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. విజయ్‌ను చూసేందుకు ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు.

# హైదరాబాద్ మెట్రో ఇక తెలంగాణ ప్రభుత్వ పరం

మొదటిపేజీ తరువాయి - నియంత్రణ, మెరుగైన సేవలు, రెండో దశ విస్తరణ వేగం మరింత పెరగనుంది. దీంతో ప్రయాణికులకు మేలు కలుగుతుందని కామన్ పీపుల్ చెప్పుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం.. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ఎల్ అండ్ టీ సంస్థ నుంచి అఫీషియల్ గా టేకోవర్ చేసుకుంది. దీనికి సంబంధించి ఎల్ అండ్ టీ సంస్థతో డీల్ పూర్తైయింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి షేర్ల బదిలీ ప్రక్రియ అధికారికంగా పూర్తి అయింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టులో ఎల్ అండ్ టీ సంస్థకు ఉన్న మొత్తం వాటా విలువ రూ. వెయ్యి నాలుగు వందల అరవై ఒక్క కోట్ల 47 లక్షలుగా ఉంది. ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. 1461.47 కోట్ల నిధులను ఎల్ అండ్ టీ సంస్థకు చెల్లించడంతో హైదరాబాద్ మెట్రో రైలు ఆస్తులు, నిర్వహణ బాధ్యతలు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పరం అయ్యాయి. ఈ ప్రక్రియ పూర్తి కావడంతో ఇప్పటివరకు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో నడుస్తున్న ఈ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కాస్తా.. ఇక నుంచి పూర్తి ప్రభుత్వ సంస్థగా మారిపోనుంది. అయితే ఈ హైదరాబాద్ మెట్రో స్వాధీన ప్రక్రియను ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికే పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ మెట్రో ప్రాజెక్టును కొనుగోలు చేయడం కోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కోరిన అప్పు మంజూరు కావడంలో కొంత లేట్ అయింది. దీంతో ఐఆర్ఎఫ్‌సీ నుంచి నిధులు రావడం కాస్త ఆలస్యం కావడంతో ఈ మెట్రో స్వాధీన ప్రక్రియకు సంబంధించిన గడువును మరింత కాలం పొడిగించాల్సిన పరిస్థితి వచ్చింది. తాజాగా ఐఆర్ఎఫ్‌సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు అందడంతో ఈ ప్రక్రియ పూర్తైయింది. ఇక హైదరాబాద్ మెట్రో తెలంగాణ ప్రభుత్వం చేతుల్లోకి రావడంతో ప్రయాణికులకు మంచి రోజులు రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో మెట్రో రైల్ టికెట్ల ధరలు నియంత్రణలో ఉండనున్నాయి. ఇష్టమొచ్చినట్టు టికెటర్ రేట్స్ పెరిగే అవకాశాలు లేవు. మెట్రో రెండో దశ విస్తరణ పనులు మరింత వేగంగా జరిగే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు హైదరాబాద్ మెట్రో ప్రైవేట్ సంస్థ చేతిలో ఉండటంతో వారికి లాభామే తప్ప ఇతర అంశాలను పెద్దగా పట్టించుకోరు. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేతిలోకి రావడంతో లాభాల కంటే ప్రజలకు సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుపుతున్నారు. 2017 నవంబర్‌లో ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం మూడు కారిడార్లలో 69 కిలోమీటర్ల మేర తన సేవలు అందిస్తోంది. రోజుకు దాదాపు 4.50 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తూ, ఇప్పటివరకు 86 కోట్ల ప్రయాణాలను నమోదు చేసింది. మొత్తంగా మూడు కారిడార్లలో రైళ్లు నడుస్తున్నాయి. ఎల్ బీ నగర్ నుంచి మియాపూర్ వరకు మొదటి కారిడార్.. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు రెండో కారిడార్.. నాగోల్ నుంచి రాయదుర్గం వరకు మూడో కారిడార్ నడుస్తోంది.

## ఉగ్రవాదులకు దడ పుట్టిస్తున్న మోదీ సర్కార్

మొదటిపేజీ తరువాయి - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఉద్దేశాలు, మాటలు కాకుండా కఠినమైన చర్యల ద్వారా తన ఉక్కు సంకల్పాన్ని నిరూపించుకుంది" అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఏప్రిల్ 30, 2026న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించేది లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. "భారత్, పాకిస్థాన్ ఒకేసారి స్వాతంత్ర్యం పొందాయి. కానీ నేడు భారత్ 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' తో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకోగా, పాకిస్థాన్ 'ఇంటర్నేషనల్ టెర్రరిజం' కి కేంద్ర బిందువుగా మారింది" అని పాక్ తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. ఆయన మాటల్లో.. ఆపరేషన్ సిందూర్ భారత రక్షణ దళాల ఐక్యతకు సజీవ సాక్ష్యంగా నిలిచింది. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఒకే ప్రణాళికతో కలిసికట్టుగా పనిచేశాయి. మన సైన్యం ఇకపై విడివిడిగా కాకుండా ఉమ్మడి ప్రపంచ స్థాయి శక్తిగా ఎదిగిందని రక్షణ మంత్రి స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ కేవలం 72 గంటల్లోనే పూర్తయినా, దీని వెనుక సుదీర్ఘమైన సన్నాహక చర్యలు దాగి ఉన్నాయి. భవిష్యత్తులో శత్రువుల గుండెల్లో భయం పుట్టించేలా సైనిక సామర్థ్యం పెరిగింది. వనరులను వేగంగా సమీకరించడం, వ్యూహాత్మక నిల్వలు, స్వదేశీ ఆయుధాల విశ్వసనీయత మన రక్షణ వ్యవస్థలో అంతర్భాగంగా మారాయి. స్వదేశీ ఆయుధాలపై ప్రపంచ దేశాల దృక్కోణంలో సానుకూల మార్పు కనిపిస్తోంది. ఆపరేషన్ సిందూర్ విజయంతో అనేక దేశాలు మన రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఫలితంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.38,424 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 62.66 శాతం అద్భుతమైన వృద్ధి. ఇటీవలి జర్మనీ పర్యటనలోనూ ఐరోపాలోని దిగ్గజ కంపెనీలు భారత ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి కనబరిచాయని, ఇది మన సైనిక విశ్వసనీయతకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆధునిక యుద్ధ తంత్రంలో సాంకేతికత పాత్ర అమాంతం పెరిగింది. సైబర్ డొమైన్, అంతరిక్ష యుద్ధాలు, సమాచార సాంకేతికతతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రక్షణ రంగంలో కేంద్ర బిందువుగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపయోగించిన బ్రహ్మోస్ లాంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థల నుంచి నిఘా ప్లాట్‌ఫారమ్‌ల వరకు ఏఐ సేవలను అత్యంత సమర్థవంతంగా వినియోగించారు. శత్రువుల దాడులను ముందుగానే పసిగట్టి, ఆ ముప్పును ఆదిలోనే మట్టుబెట్టే ఎన్నో అదృశ్య ఆపరేషన్లలో సైతం ఈ సాంకేతికత విశేషమైన పాత్ర పోషిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైన్యంలో 'ఆగ్మెంటెడ్ ఇన్‌ఫాంట్రీ' గా మారిందని రక్షణ మంత్రి అభివర్ణించారు. టెక్నాలజీ ఆధారిత యుద్ధ యంత్రంగా సైన్యాన్ని మార్చేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 'రుద్ర' బ్రిగేడ్లు, 'భైరవ్' బెటాలియన్లు, 'శక్తిబాన్' ఆర్టిలరీ రెజిమెంట్లు, 'దివ్యాస్త్ర' బ్యాటరీల వంటి అజేయమైన పోరాట విభాగాలను సైన్యం ఏర్పాటు చేసింది. సైనికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'స్పర్శ్' పోర్టల్ ద్వారా ఏఐ చాట్‌బాట్‌లను ఉపయోగిస్తూ పెన్షన్, వైద్య రికార్డుల సమస్యలను సులభంగా పరిష్కరిస్తూ సైనికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏఐ సాంకేతికతను కేవలం సైన్యానికే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. 'ఇండియా ఏఐ' మిషన్ కింద మారుమూల పట్టణాల యువత సైతం ఏఐ రంగంలో రాణించేలా అవకాశాలు కల్పిస్తోంది. ఫ్యూచర్ స్కిల్స్ ప్రోగ్రామ్, 10,000 కు పైగా జీపీయూ సామర్థ్యం అందుబాటులోకి తెచ్చింది. విజయవంతంగా ముగిసిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026లో 89 దేశాలు, సంస్థలు మన మేనిఫెస్టోకు మద్దతు పలికాయి. గ్లోబల్ సౌత్ దేశాలకు సైతం ప్రయోజనం చేకూర్చేలా 'ఏఐ ఫర్ ఆల్' అనే మంత్రంతో భారత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది. ఏఐ సాంకేతికతతో ఎన్ని లాభాలు ఉన్నాయో అవే స్థాయిలో భయంకరమైన సవాళ్లు కూడా పొంచి ఉన్నాయి. డీప్‌ఫేక్‌లు, సైబర్ దాడులు, స్వయంప్రతిపత్తి గల ఆయుధ వ్యవస్థలతో భవిష్యత్తులో ముప్పు తప్పదని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఏఐ మన చేయి జారితే రక్షణ కోసం సృష్టించిన సాధనమే వినాశనానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా సైన్స్ కలయికతో తయారైన సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ దీనికి అద్భుత ఉదాహరణ. రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# రూ.30తో ప్రారంభమైన పెన్షన్ రూ.4వేలు చేసిన ఘనత చంద్రబాబుదే

--సోమరాయణంపేటలో స్వయంగా పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కిర్లంపూడి, మే 01 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.కిర్లంపూడి మండలం సోమరాయణం పేట గ్రామంలో నూతనంగా మంజూరైన డయాలసిస్ పేషెంట్ పెంటకోట సత్యవతి,దాడి వెంకటరమణ పెరాలసిస్ పేషెంట్ దాడి వెంకటరమణ,తల సేమియా పేషంట్ కాయల రాంబాబులతో పాటు పలువురి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రూ.30తో పెన్షన్లు ప్రారంభించి నేడు ఏకంగా రూ.4000కి చేర్చిన ఘనత చంద్రబాబుదే అని,గతంలో రూ.3000 చేస్తామని హామీ ఇచ్చిన జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చి పేదలను దగా చేశాడని జ్యోతుల నెహ్రూ తీవ్రంగా విమర్శించారు.కూటమి అధికారంలోకి వచ్చాక ఏప్రిల్ నుండే అమలు చేయడంతో పాటుగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నాం అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పెన్షన్లు అమలు చేస్తున్నాం.ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కల్పిస్తుందని,అభివృద్ధికి అండగా నిలుస్తున్నాము.ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన సాగిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్,పెనగంటి బాబ్జి,పీలా మహేశ్వరరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో పవిత్ర 598 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకు,కష్టాల కడలిలో సాధించిన విజయం



**ఆలమూరు,మే 1(అఖండ భూమి న్యూస్):** ఆ చిన్నారి బాల్యంలోనే తల్లిదండ్రుల మధ్య మనస్పర్ధలు వచ్చి విడిపోయారు.తల్లే ఈ అమ్మాయిని కష్టపడి చదివించింది. ఆ కష్టానికి ప్రతిఫలం ఆ అమ్మాయి సాధించింది.పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఏకంగా రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధించింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించింది. వివరాల్లోకెళ్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు ఎస్సీ కాలనీకి చెందిన పెయ్యిల పవిత్ర రికార్డ్ స్థాయిలో 598 మార్కులు సాధించింది. తల్లి మాధవి నర్సింగ్ చదివి రాజమహేంద్రవరం నర్సింగ్ కాలేజీలో పనిచేస్తున్నారు. చదువు విలువ తెలియడంతో ఈ అమ్మాయిని ఆలమూరు సిద్ధార్థ స్కూల్లో చేర్చారు. అనంతరం నాలుగవ తరగతి నుంచి తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో చదివించారు. తల్లి కష్టపడి పనిచేసి కుటుంబ భారం మోస్తూ చదివిస్తుందని బాల్యం నుంచే పసిగట్టిన పవిత్ర నిరంతరం చదువు పైనే దృష్టి పెట్టి ఈ ఘనత సాధించింది. ప్రస్తుతం అందరి ప్రశంసలు అందుకుంటుంది.

"శ్రేష్ట" లోనూ సత్తా చాటింది..

పవిత్ర ఈ పదో తరగతి పరీక్షల్లోనే కాదు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లోనూ సత్తా చాటింది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్వహించే శ్రేష్ట ప్రవేశ పరీక్షలో ఆలిండియా 255 వ ర్యాంకు సాధించింది. ఈ ర్యాంకు ద్వారా ఉచితంగా ప్రభుత్వం ద్వారా కళాశాలలో చదువుకునే అవకాశం ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఇలాంటి కళాశాలలు సుమారు వంద ఉన్నాయి.ఇందుకు అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. మన రాష్ట్రం నుంచి ఈ ఉచిత విద్యకు 25 మంది అర్హత సాధించారు.అందులో పవిత్ర ఒక్కరు కావడం విశేషం. ఇంటర్మీడియట్ బైపిసి తీసుకుని డాక్టర్ అవ్వడం తన లక్ష్యంగా పవిత్ర తెలిపింది.

# ఎందరో ప్రాణ త్యాగాలతో వచ్చిన కార్మిక దినోత్సవం "మే డే "

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి" పోట్టిక సత్యనారాయణ"



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 01 (అఖండ భూమి న్యూస్):** ఎందరో నాయకులు ప్రాణ త్యాగాలతో మే డే కార్మిక దినోత్సవాలను జరుపుకుంటున్నామని అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలో నల్గొండ పంచాయతీ వైన్ పాకలలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టక సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం 1886 మే ఒకటన 2 లక్షల మందితో అమెరికాలో కార్మికుల ఎనిమిది గంటల పని దినాల కోసం సమ్మె చేయడం జరిగిందన్నారు. షికాగో లోని హే మార్కెట్లో పోలీసులకు కార్మికులకు మధ్య జరిగిన తీవ్రమైన ఘర్షణలో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు 1894లో అమెరికా ప్రభుత్వం మే 1న కార్మిక దినోత్సవం ప్రకటించిందని తెలియజేశారు. ప్రపంచంలో 192 దేశాల్లో ఎర్రజెండాతో కార్మికుల పక్షాన పోరాటాలు నిరంతరం కొనసాగించడం జరుగుతుందని తెలిపారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు బియ్యపు నానాజీ మాజీ సర్పంచ్ కుడుముల రాజు అనేకమంది కార్మిక సభ్యులు పాల్గొన్నారు

# కామ్రేడ్ సుర్ల కొండబాబు ఆశయ సాధనకు కృషి చేయాలి

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి" పొట్టిక సత్యనారాయణ "



**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 01 (అఖండ భూమి న్యూస్):** రామనాపల్లి మాజీ ఎంపీటీసీ స్వర్గీయ కామ్రేడ్ సుర్ల కొండబాబు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలో నల్గొండ పంచాయతీ వైఎన్పాకలలో సుర్ల కొండబాబు ఆరువ వర్ధంతి కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ కొండబాబు గిరిజనుల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించే వారిని అదేవిధంగా ఎంపీటీసీగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయ సాధనకు సిపి పార్టీ ప్రతి కార్యకర్త కృషి చేసినప్పుడే ఘనమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ మాజీ సర్పంచ్ కుడుముల రాజు కొండబాబు కుటుంబ సభ్యులు లోవ కుమారి దేవిద్రాజు ఉష లోకవరపు రాజు తదితరులు పాల్గొన్నారు

# అన్నమాట ప్రకారమే ఒకటో తారీకు పెన్షన్లు పంపిణీ

మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రాజు



**మాచవరం మే 01 (అఖండ భూమి న్యూస్):** అన్నమాట ప్రకారమే ప్రతినెల ఒకటో తేదీనే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్నమని పిల్లుట్ల మాజీ ఎంపీటీసీ సీనియర్ టిడిపి నాయకులు బహుటం సత్యనారాయణ రాజు అన్నారు. శుక్రవారం మాచవరం మండలంలో అన్ని గ్రామ సచివాలయం పరిధిలోని సిబ్బంది నేరుగా లబ్ధిదారు వద్దకే వెళ్లి బయోమెట్రిక్ ద్వారా వృద్ధాప్య, వితంతు ,వికలాంగుల పెన్షన్లను పంపిణీ చేశారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో సకాలంలో పెన్షన్లు పంపిణీ జరుగుతున్నాయని లబ్ధిదారు అనటం చాలా ఆనందంగా ఉందని సత్యనారాయణ రాజు అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట లో ఘనంగా "మేడే" వేడుకలు



**చిలకలూరిపేట మే 01 (అఖండ భూమి న్యూస్):** కార్మికుల హక్కుల కోసం చికాగో నగరంలో లక్షలాదిమంది కార్మికులు రోజుకు 8 గంటల పని కోసం సమ్మె చేశారని ఏ ఐ టి యు సి చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు పేలూరి రామారావు అన్నారు. కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శుక్రవారం స్థానిక పాటిమీద పార్టీ కార్యాలయ స్థలం నందు ఏఐటీయూసీ జెండాను మురుగుల పాపారావు ఎగురవేశారు. అనంతరం మారుతి నగర్ భగత్ సింగ్ యూనిట్ మేడే జెండాను పేలూరి రామారావు , సుబ్బయ్య తోట ముఠా వర్కర్స్ యూనియన్ మేడే జెండాను వేములకొండ వీరాస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం మేడే జెండాను తుబాటి సుభాని మేస్త్రి, 52 ఎకరాలలో ఉన్న టిట్కో ఆటో యూనియన్ మేడే జెండాను బొంతా భగత్ సింగ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ సివిల్ సప్లయిస్ యూనియన్ మేడే జెండాను బండారు అశోక్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మేడే జెండాను రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, ఎన్.అర్.టి. సెంటర్ ఆటో యూనియన్ మేడే జెండాను బొంతా భగత్ సింగ్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి ఆరాధ్యుల రామకృష్ణ మాట్లాడుతూ మే డే సెలవు దినం కాదని, కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటానికి గుర్తు అని ఆయన అన్నారు. భారతదేశంలో మొదటి మేడే 1923 మే 1న చెన్నైలో లేబర్ కిసాన్ పార్టీ నాయకుడు సింగార వేలు చెట్టియార్ మొదటిసారి మేడే జరిపారని అన్నారు. దేశంలో ఎర్రజెండా ఎగరవేసింది అప్పుడే అని, అన్నారు. నాయుడు శివకుమార్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మే 1న, రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ సెలవు. కార్మిక సమస్యల గురించి ప్రభుత్వాలు పట్టించుకోవాలని, అలాగే ఫ్యాక్టరీలు, పరిశ్రమలు ఈరోజు బంద్ అని, కార్మిక సంఘాలు ఎర్రజెండాలతో ర్యాలీలు సభలు నిర్వహించాలని అన్నారు. మీడియా వేడుకలలో భవన నిర్మాణ కార్మికు నాయకులు షేక్ ఖాదర్ వలీ, గాత్రం భగత్ సింగ్ , తన్నీరు వెంకటేశ్వర్లు, మురుగుల పాపారావు, ఆటో యూనియన్ నాయకులు కృష్ణ, కోటేశ్వరరావు, బొజ్జ జాషువా, రేటూరి దాసు, బొంత ఆది బాబు, బొంత రాజకుమార్ తదితర కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సేవలో చంద్రబాబు పేదలకు అందిస్తున్న గొప్ప ప్రజా కర్షక పథకం : ప్రత్తిపాటి

ఆర్థిక సంక్షోభాన్ని లెక్కచేయకుండా, ముఖ్యమంత్రి పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారు.

ప్రతి నెలా రూ.3,500కోట్లకు పైగా ఆర్థిక సాయం పేదలకు అందిస్తున్నారు.

వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ప్రజా సంక్షేమంలో వెనకడుగు వేయరు.

'పేదల సేవలో' భాగంగా సామాజిక పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట మే 01 (అఖండ భూమి న్యూస్):** పేదల సేవల పేరిట ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రతినెలా 1వ తేదీన పేదల ఇళ్లకు వెళ్లిమరీ సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఈ విధంగా గొప్పగా అమలవుతున్న ప్రజాకర్షక పథకం ఏపీలో తప్ప దేశంలో మరెక్కడా లేదని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

**పట్టణంలో పెన్షన్ పంపిణీ...**

పేదల సేవలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని 13వ వార్డు (మద్దినగర్), 14వ వార్డు (రహమత్ నగర్) లతో పాటు చిలకలూరిపేట మండలం పసుమర్రు, నాదెండ్ల మండలం గణపవరం, యడ్లపాడు మండల కేంద్రంలో లబ్ధిదారులకు స్వయంగా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రదేశాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నారు.

రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పించాలన్న ఏకైక లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెలా రూ.3,500 కోట్లకు పైగా సాయాన్ని సామాజిక పింఛన్ల రూపంలో అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ ఆర్థిక విధ్వంసం వల్లే ఇప్పటికీ అర్హులైన వారికి ప్రభుత్వం పింఛన్లు అందించలేకపోయిందని, జూన్ నెల నుంచి కొత్త పింఛన్ల మంజూరుకు సిద్ధమైందని ఆయన తెలియచేశారు. జనగణనలో ప్రజలు విధిగా భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ, వ్యక్తిగత వివరాలు అందిస్తేనే వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా , సకాలంలో అందుతాయని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకులు ప్రజలతో ఓట్లు వేయించుకొని, వారిని అభివృద్ధి, సంక్షేమానికి దూరం చేశారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ అవినీతి మంత్రిని నమ్మిఓట్లేసినందుకు తామెంత నష్టపోయామో ప్రజలకు ఇప్పటికి అర్థమైందన్నారు. పట్టణ శివారు ప్రాంతాల ప్రజలు గత ప్రభుత్వ అనాలోచిత, దోపిడీ విధానాలతో తామెంత నష్టపోయింది స్వయంగా తమతో చెప్పుకొని బాధపడుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ప్రజా సంక్షేమంలో వెనకడుగు వేయరని, అనుకున్న విధంగా అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దినేని సుబ్బారావు , కందిమల్ల రఘురామారావు, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, గంగా శ్రీనివాసరావు, బేరింగ్ మౌలాలి,జాకోబు రాజు, కొడవలి శ్రీను, జాలాది సుబ్బారావు, చౌదరి, సుదర్శన్, పెంట్యాల శేషయ్య, కెల్లంపల్లి అచ్చయ్య, పోపురి రాఘవయ్య, పోపురి వెంకయ్య, కాకుమాను చంటి, నాగేశ్వరరావు , సీతారామయ్య, పోతురాజు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, ఎంపీడీవోలు, వార్డు ప్రెసిడెంట్ లు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థికాభివృద్ధిలో కార్మికులు, కర్షకులే ప్రధాన పాత్రధారులు : ప్రత్తిపాటి

శ్రమ జీవులు స్వేదం చిందించడం మానేస్తే వ్యవస్థలే కుప్పకూలుతాయి.

కార్మిక పక్షపాతి చంద్రబాబు వారికోసం 4 ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టారు.

ప్రపంచ కార్మిక దినోత్సవ (మేడే) వేడుకల్లో శాసనసభ్యులు ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట మే 01 (అఖండ భూమి న్యూస్):** దేశ పురోగతికి శ్రమజీవుల కష్టమే ఇందనమని, ఆర్థికాభివృద్ధి, సామాజిక ప్రగతిలో కార్మికులు, కర్షకులే ప్రధాన పాత్రధారులని, వారు స్వేదం చిందించడం మానేస్తే వ్యవస్థలే కుప్పకూలుతాయని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా శుక్రవారం ఆయన టీడీపీ అనుబంధ విభాగమైన టీ.ఎన్.టీ.యూ.సీ ఆధ్వర్యంలో చిలకలూరిపేట కళామందిర్ కూడలిలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ.ఎన్.టీ.యూ.సి జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**కార్మికుల సంతోషం. సంక్షేమం కోసం చంద్రబాబు...**

కర్షకులు, కార్మికులు పనిచేయడం మానేస్తే దేశ ప్రగతే కుంటుపడుతుందని, ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. చంద్రబాబు అమలుచేసిన ఉచిత ఇసుక విధానానికి స్వస్తిచెప్పిన జగన్ దోపిడీ నిర్వాకంతో భవన నిర్మాణ కార్మికులు బలవన్మరణాలక పాల్పడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. గత ప్రభుత్వం కార్మికుల నోట్లో మట్టికొట్టి, వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే కార్మికుల భవిష్యత్ కు నిజమైన భద్రత, వారి జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. కార్మికుల సంక్షేమం, ఆర్థిక భద్రతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు 4 ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్మికుల మరణానంతరం వారి మట్టిఖర్చులకు రూ.20వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు, కార్మికుల వివాహ సమయంలో రూ.20వేలు, ప్రసూతి ఖర్చులకు రూ.20వేలు, అందించే పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. మరణానంతరం కార్మికుల కుటుంబాలకు అక్కరకొచ్చే బీమా సొమ్ము, ప్రభుత్వాల సాయం సకాలంలో అందించే విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. అదేవిధంగా కార్మికుల నైపుణ్య శిక్షణ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. కార్మికుల శ్రేయస్సే తన ప్రధాన లక్ష్యంగా చంద్రబాబు వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ, కార్మిక పక్షపాతిగా నిలిచారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు ముల్లా కరీముల్లా, షేక్ జానీ భాష,అరెకట్ల కోటేశ్వరరావు, షేక్ అజారుద్దీన్, తోట బ్రహ్మస్వాములు.మౌలాలి, బొల్లయ్య, టీ.ఎన్.టీ.యూ.సీ నాయకులు బొన్నం శ్రీనివాసరావు, చెల్లి బాబు, పల్లపు వీరయ్య, వీరాంజనేయులు, కుంచాల నాగేశ్వరరావు, కుంట కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం


పాడేరు ప్రోటోకాల్ ఇంచార్జ్ "కావాలి గ్రీష్మ," మాజీ జిసిసి డైరెక్టర్" ఎం వి వి ప్రసాద్ "





**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 01 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాటకు పట్టుబడి సంక్షేమం అభివృద్ధి సమపాళ్లల్లో అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పాడేరు ప్రోటోకాల్ ఇంచార్జ్ కావలి గ్రీష్మ, మాజీ జిసిసి డైరెక్టర్ ఎం వి వి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలో డౌనురు పంచాయతీ మర్రిపాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో భాగంగా సామాజిక పెన్షన్లు మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అన్నదాత సుఖీభవ జాబ్ క్యాలెండర్ మెగా డీఎస్సీ వంటి వాటిని విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే దానికి సమానంగా అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకు వెళ్తుందని వారు అన్నారు, మన్యంలో రహదారిలకు మంచినీటి సౌకర్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయడంతో ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వానికి జై కొడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిముడు శ్రీరాములు, ఉండా నాగేశ్వరరావు, చలపతి,గోవింద్, జగన్,కృష్ణ, పంచాయితీ కార్యదర్శి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

# బుంగా వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు,మే 1(అఖండ భూమి న్యూస్):** మండలం కేంద్రం ఆలమూరులోని ఎస్ వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన బుంగా జోసెఫ్,జయశ్రీ దంపతుల కుమార్తె లక్కీ ప్రియ వెడ్స్ రాజేష్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, దీవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ, చల్లా భూషణం,చల్లా సుధీర్ కుమార్,ఎంఆర్ పిఎస్ రాష్ట్ర నాయకుడు బుంగా సంజయ్, గుమ్మిలేరు మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు,ఆలమూరు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్,ఎలుగుబంట్ల సాయిబాబు,ఎలుగుబంట్ల బూరయ్య,సామంతుల నాని,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,శ్రీపతి వీర్రాజు,చిన్నం హరిబాబు,రావూరి శివ,నార్గని సెంథిల్ కుమార్,నామాల ఏసురాజు(సాక్షి రాజు),తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కులపై యుద్ధం ప్రకటించిన పాలక వర్గాలు మేడే స్ఫూర్తితో తిరుగుబాట్ల దిశగా కార్మిక వర్గం: సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్






**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) మే 01 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా 31 మండలాల్లో మేడే ప్రతిజ్ఞ దినోత్సవం ఘనంగా జరగగా, 5,000 మందికి పైగా కార్మికులు పాల్గొని తమ ఐక్యతను ప్రదర్శించారు. అనంతపురం నగరంలో మున్సిపల్ కార్యాలయం నుంచి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై నగరం మార్మోగేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, మేడే అనేది కేవలం జ్ఞాపక దినం కాదని, అది పాలకవర్గాల దోపిడీకి వ్యతిరేకంగా సాగుతున్న చరిత్రాత్మక యుద్ధానికి ప్రతీక అని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై నేరుగా యుద్ధమే ప్రకటించిందని తీవ్రంగా విమర్శించారు. దశాబ్దాల పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సాధించుకుందని ఇందులో 29 కీలక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ పేరిట చేర్చి కార్మిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ కోడ్స్ అమలు కార్మికులను రక్షించేందుకు కాదు, పెట్టుబడిదారుల లాభాలను కాపాడేందుకు రూపొందించినవేనని స్పష్టం చేశారు. ఈ విధానాలపై దేశవ్యాప్తంగా తీవ్రమైన అసంతృప్తి వ్యక్తమవుతోందని, నోయిడా వంటి పరిశ్రమల కేంద్రాల్లో కార్మికుల ఆగ్రహం తిరుగుబాట్ల రూపంలో బయటపడుతున్నదని పేర్కొన్నారు. ఇది పాలకవర్గాలకు చివరి హెచ్చరిక అని అన్నారు. లక్షలాదిమంది స్కీం వర్కర్లు దయనీయ వేతనాలతో బానిసల వలె పని చేస్తుండగా కనీస వేతనాలు కూడా అమలు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శించారు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలను కూడా పట్టించుకోని పరిస్థితి ప్రజాస్వామ్యానికి ముప్పు అని తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, శాశ్వత పనుల్లో కాంట్రాక్టు విధానాన్ని కొనసాగించకూడదని స్పష్టంగా ఆదేశించినప్పటికీ కూటమి ప్రభుత్వం అమలు చేయకపోవడం కార్మిక వ్యతిరేక వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు సమగ్ర చట్టం తీసుకొస్తామని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరకపోవడం, రెండు సంవత్సరాలు గడిచినా వివిధ రంగాల కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం ప్రభుత్వాల అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నదని విమర్శించారు. కార్మిక చట్టాల సవరణల పేరుతో దోపిడీకి కొత్త తలుపులు తెరుస్తూ, పని గంటలను పెంచి, వేతనాలను కుదించి, ఉద్యోగ భద్రతను పూర్తిగా నాశనం చేసే విధానాలను అమలు చేస్తున్నారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపదను సృష్టించే కార్మిక వర్గాన్ని దోపిడీ చేసే ఈ విధానాలను సిఐటియు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు. మతం, కులం, ప్రాంతాల పేర్లతో కార్మికులను విభజించే రాజకీయ కుట్రలను ఖండిస్తూ, కార్మిక వర్గ ఐక్యతే ఈ దోపిడీ వ్యవస్థకు సమాధానం అని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులపై జరుగుతున్న ఈ దాడులకు ఇకపై ప్రతిఘటన మరింత ఉధృతమవుతుందని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు, కాంట్రాక్టు విధానాన్ని నిలిపివేసే వరకు, కనీస వేతనాలు అమలు చేసే వరకు దేశవ్యాప్తంగా ఉగ్ర పోరాటాలను చేపడతామని సిఐటియు ఘోషించింది. మేడే స్ఫూర్తి ఇప్పుడు తిరుగుబాటు స్ఫూర్తిగా మారుతుందని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజ ,గోపాల్, ఎన్టీఆర్ శ్రీనివాసులు, నాయకులు నాగభూషణం, వెంకట్ నారాయణ, తిరుమలేష్, ఎర్రి స్వామి, లక్ష్మీ నరసమ్మ, వరలక్ష్మి, నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం 140 వ మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగాలి-ఏ.ఐ.సి.సి.టి.యు పిలుపు....!!

**కార్మిక హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పోరాడుదాం 140 వ మే డే వేడుకల్లో వక్తలు పిలుపు....!!**

**సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పీక్కిలి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా 140 వ మే డే వేడుక....!!**

**ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత,సామాజిక కార్యకర్త గుజ్జల.గౌరీశ్వర నాయుడు....!!**

**విశిష్టా అధితిగా మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి...!!**

**నందికొట్కూరు మే 01 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో ప్రపంచ కార్మిక దినోత్సవం 140 వ(మే డే) వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నందికొట్కూరు పట్టణంలోని వాల్మీకి నగర్‌లో ఎ.ఐ.సి.సి.టి.యు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.అనంతరం కొత్త బస్టాండ్ దగ్గర కామ్రేడ్ వినోద్ మిశ్రా కార్యాలయం నుంచి ర్యాలీతో బయలుదేరి జై కిసాన్ పార్కు వరకు వెళ్లడం జరిగింది.అక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేసి ఉత్సాహభరితంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ నంద్యాల జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు హాజరై,140 వ మే డేను కార్మిక హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం మండల కార్యదర్శి కె.సోమన్న అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం 140 వ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజంలో కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైనది అన్నారు. ఉదయం లేవగానే గుర్తొచ్చేది మున్సిపల్ కార్మికులు అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పికెల్లి వెంకటేశ్వర్లు సామాజిక కార్యకర్త గుజ్జల గౌరీశ్వర నాయుడు చేతులు మీదుగా కమిషనర్ కి శాలువతో సన్మానం చేశారు.అనంతరం సభకు మరొక ముఖ్య అతిథి ప్రముఖ సామాజిక కార్యకర్త గుజ్జుల.గౌరీశ్వర నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి అమలు చేస్తున్న విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ,అవి రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపు నిచ్చారు.అనంతరం ఈ సందర్భంగా హాజరైన వ్యక్తులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,అవుట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని,అంగన్‌వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన మరియు మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి సంవత్సరానికి 200 రోజుల పని,రోజుకు రూ.600/-వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం కార్మికులకు టీ షర్టు,మహిళలకు చీరలు,పంపిణీ చేశారు.అనంతరం పత్రిక విలేకరులకు,మహిళలకు,సన్మాన కార్యక్రమం చేయడం





జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసా రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసు.నాగార్జున,జిల్లా నాయకులు టి.నరసింహులు,వేల్పుల.ఏసన్న, లింగాల.శ్రీనివాసులు,షేక్షావలి,మహబూబ్ బాషా,వి.శ్రీరాములు,ఈ.రంగడు,ఈ. నారాయణ,వి.శ్రీరాములు, కరుణాకర్,దావీదు,శాంతిరాజు,విజయ కుమార్,జిల్లా మహిళ నాయకురాలు ఎస్.బీ.బీ,ముత్తుజాబి,బి.రాణేమ్మ,నూర్జహాన్, బి.గీతాంజలి,నవ్యసానీ,శిరీష, వి.మల్లమ్మ, వడ్డే,చెంచమ్మ,బి.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ భూసేకరణ సమస్యకు త్వరలో పరిష్కారం : ప్రత్తిపాటి

**అదనంగా 100 మంది వర్కర్స్ ప్లాట్లు కేటాయించాలని కోరుతున్నారు.**

**పట్టణంలో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు అందుబాటులో ఉండాలి.**

**ప్రభుత్వ నిధులతో పాటు..దాతల సహకారంతో మున్సిపల్ సిబ్బంది వాటిని సమర్థవంతంగా నిర్వహించాలి.**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శాసనసభ్యులు ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట మే 01 (అఖండ భూమి న్యూస్):** ఆటోనగర్ అవసరాలకు అదనపు భూమిని సేకరించాల్సి ఉందని, సమస్యపై ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నానని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ విభాగం సభ్యులు ప్రత్తిపాటిని కలిసి తమకు కొత్తప్లాట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వారి విన్నపంపై స్పందించిన ప్రత్తిపాటి.. ఇప్పుడున్న ఆటోనగర్ 42 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, మోటార్ వర్కర్స్ సంఖ్య పెరిగినందున వారి అవసరాలకు సరిపడా భూమిని సేకరించాల్సి ఉందని, అందుకోసం మరో 10 ఎకరాలు సేకరణపై దృష్టి పెట్టామని, దీనిపై ఇప్పటికే అధికారులతో మాట్లాడటం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. ఆటోనగర్ వర్కర్స్ లో మరో 100 మంది కొత్తగా ప్లాట్లు కోరుతున్నందున, ప్రభుత్వం తప్పకుండా సమస్య పరిష్కరిస్తుందని, ఆటోవర్కర్స్ ఆందోళన చెందాల్సిన పనిలేదని, అర్హులైన వారికి ప్లాట్లు కేటాయిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడండి...**

తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను పలువురు పట్టణవాసులు ప్రత్తిపాటికి తెలియచేశారు. వేసవితీవ్రత దృష్ట్యా నీటి వినియోగం పెరుగుతున్నందున, శివారు ప్రాంతాలకు సకాలంలో పరిశుభ్రమైన తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని, అధికారులు...సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. వీధిలైట్ల ఏర్పాటు, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పారిశుధ్య సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి, రోజుల వ్యవధిలోనే సమస్యలన్నీ పరిష్కారం కావాలని మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సహకారంతో పాటు, దాతల ఆర్థికసాయంతో వాటిని సమర్థవంతంగా నిర్వహించాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ప్రతిభవంతులైన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం





**మే 01 (అఖండ భూమి న్యూస్):** మే నెల 2026.ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ జీలుగుమిల్లి మండలం పదవ తరగతి ఫలితాల్లో అఖండ ప్రగతి కనపరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించారు. జీలుగుమిల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల నుంచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని డి. హఫీజ, అంకన్న గూడెం టి డబ్ల్యు ఏ గర్ల్స్ హై స్కూల్ నుంచి ద్వితీయ స్థానం,, అలాగే జీలుగుమిల్లి జడ్పీహెచ్ఎస్ నుంచి తృతీయ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి విజయాలకు దారి చూచిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సాలు వాళ్లతో సన్మానించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి మరింత ప్రోత్సాహించాలని ఉద్దేశంతో చిర్రి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి రూ.10.000 చొప్పున ఐదుగురు విద్యార్థులకు మొత్తం రూ.50,000 నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులలో అపార ప్రతిభ ఉంది. వారికి సరియైన ప్రోత్సాహం మార్గ దర్శనం కల్పిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. వారి ఉన్నత విద్యాభ్యాసానికి అపారమైన సహాయం అందించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ పోలవరం మండల అధ్యక్షులు వనపర్తి చిన్ని, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ కూటమి నాయకులు పూనం ఆదిత్య, మన్యుడి సాయిబాబు, తమ్మను సాంబశివరావు, బుడిపిటి, చిరంజీవి, గంగిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పి చంద్రమతి, ఉపాధ్యాయులు పి నాగేశ్వరరావు జీవీకే ప్రసాద్ బి పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 వ శుక్రవారం శారద అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ )మే 01 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం కి చెందిన సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారం జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం ఏడవ వారం శారదా నగర్ లోని శృంగేరి పీఠం లో ఘనంగా జరిగిందిలి . పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణిమ రోజున విశేషంగా శారద అమ్మవారికి ఒడి బియ్యం పెట్టినారు. ఒడి బియ్యం జరగని ఇద్దరు మహిళలకు ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఆలయ నిర్వాకులు సత్యప్రసాద్ అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్త్రోతంగా నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి ,సాయి ట్రస్ట్ బృందంరాఘవేంద్ర,నరేష్ ,భువన ,డా నవజ్యోతి ,పల్లవి , పద్మ ,శ్రీదేవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




**యర్రగొండపాలెం మే 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం ముందు సీపీఐ జెండాను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కెవి కృష్ణ గౌడ్ ఆవిష్కరించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు కెవి కృష్ణ గౌడ్, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ యదిత్యా మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానం పనిగంటలు సాధించుకున్న దినం మే డే అని అన్నారు. అంత కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు బిజెపి హరిస్తుందని అన్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికుల తో 16 నుంచి 18 గంటల పాటు శ్రమ చేయిస్తూ కార్మికుని శ్రమను నిలువుదోపిడీ చేస్తూ పని దగ్గర కనీస సౌకర్యాలు కూడా లేకుండా పని చేయించుకునే వారని దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితంగా మే డే అని అన్నారు. ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు వై వెంకట శివయ్య, గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య, అధ్యక్షుల పేరా, అన్వర్, పిచ్చిరెడ్డి, జెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అన్నను మించిన తమ్ముడు,ఆలమూరులో 597 మార్కులతో సంచలనం,రాష్టంలో 3వ ర్యాంకు,జిల్లాలో 2వ ర్యాంకు కైవసం




**ఆలమూరు,మే 1(అఖండ భూమి న్యూస్):డాక్టర్** బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలో విద్యా ప్రతిభ కొత్త రికార్డులు సృష్టించింది. ఉపాధ్యాయ కుటుంబానికి చెందిన విద్యార్థి తన కృషి, క్రమశిక్షణతో అద్భుత ఫలితాన్ని సాధించి రాష్ట్ర స్థాయిలోనే ప్రతిభను చాటాడు. అన్నను మించి రాణించిన తమ్ముడు, కుటుంబానికి గర్వకారణంగా నిలిచేలా ఈ విజయాన్ని అందుకున్నాడు. ఆలమూరు మండలానికి చెందిన ఉపాధ్యాయుడు,కొత్తపేట నియోజకవర్గం కాపు టీచర్స్ వెల్ ఫెయిర్ అసోసియేషన్(కత్వా) అధ్యక్షుడు అద్దరి శ్రీనివాస్, ఆలమూరు ఎంఈఓ ఆఫీస్ సిఆర్ఎంటి వెంకట జ్యోతి ఉపాధ్యాయ దంపతుల తనయుడు అద్దరి శశాంక్ సూర్య వర్షిత్ తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో పదవ తరగతి పరీక్షలు వ్రాసి మొన్న విడుదలైన ఫలితాల్లో 600కి 597 మార్కులు సాధించి సంచలనం సృష్టించాడు. ఈ అద్భుత ఫలితంతో రాష్ట్రంలో 3వ ర్యాంకు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2వ ర్యాంకు సాధించి అరుదైన ఘనతను కైవసం చేసుకున్నాడు. ఇంతకుముందు అద్దరి శ్రీనివాస్ పెద్దబ్బాయి విద్యాధర్ 585 మార్కులు సాధించగా, ఇప్పుడు చిన్నబ్బాయి శశాంక్ అతడిని మించి మరింత ఉన్నత స్థాయిలో రాణించడం కుటుంబంలో ఆనందాన్ని రెట్టింపు చేసింది. శశాంక్ సాధించిన ఈ విజయం ఆలమూరు మండలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. ఈ ఘన విజయంపై ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు శశాంక్ సూర్య వర్షిత్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని మరోసారి ఈ విద్యార్థి నిరూపించాడు.

# దేవగుప్తం లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన : ఎంపీడీవో గౌరీ కుమారి





**అల్లవరం మే 01 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో ఎంపీడీవో గౌరీ కుమారి శుక్రవారం ఉపాధి హామీ పనులను పరిశీలించి, నిబంధనలను పాటించాలని సూచించారు ఉపాధి శ్రామికుల మస్తార్లను పరిశీలించారు అనంతరం పెన్షన్లు పంపిణీపై శ్రామికులతో మాట్లాడారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతినెల 1వ తేదీనే ఇళ్ళ వద్దకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు పెన్షన్ దారులకు ఎంపీడీవో గౌరీ కుమారి పెన్షన్స్ అందజేయడం జరిగింది సచివాలయ సిబ్బంది మిమ్మల్ని ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా అని ఎంపీడీవో ప్రశ్నించగా శ్రామికులు మాకు సక్రమంగానే అందుతున్నాయని చెప్పారు సచివాలయం నుండి మీ గ్రామానికి చెత్త సేకరణకు బండి వస్తాది అని మీరు సక్రమంగా చెత్త సేకరణ చేసి బండిలో నింపాలని శ్రామికులను సూచించారు . గ్రామాన్ని పారిశుధ్యంగా ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌరీ కుమారి దేవగుప్తం పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ అటెండర్ శివాజీ ఫీల్డ్ అసిస్టెంట్ గెద్దం ఏడుకొండలు , పంచాయతీ గుమస్తా ముత్తాబత్తుల దొరబాబు ఉన్నారు.

# విద్యార్థి ప్రతిభను ప్రోత్సహించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు



**నాతవరం మే 01 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలో పదో తరగతి పరీక్షల్లో గండికోట దివ్యశ్రీ 582మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఈ విజయాన్ని గుర్తిస్తూ శృంగవరం పంచాయతీలో శుక్రవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగ వెంకటకృష్ణారావు విద్యార్థిని ప్రోత్సహిస్తూ ప్రత్యేకంగా ముందుకు వచ్చారు. విద్యార్థి భవిష్యత్తు చదువుకు తక్షణ సాయంగా రూ.5,000 నగదు అందజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఈ నగదు అందించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వెలగ వెంకటకృష్ణారావు మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డుకాకూడదని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థి ఉన్నత చదువులకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజన వీర సూర్యచంద్ర పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి మహాప్రభో అంటూ ప్రజాదర్బార్‌లో పేరవరం రైతులు మొర

--ఎంపీపీ గొల్లపల్లి బుజ్జికి,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబుకి వినతిపత్రం

--వ్యవసాయ సహాయకుడు

మోసం చేశాడంటూ ఆరోపణలు

--బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్



**ఏలేశ్వరం, మే 01 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో రైతులు పండించిన వరి ధాన్యానికి సంబంధించిన వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు నిర్వహించిన ఏలేశ్వరం ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పేరవరం గ్రామ రైతులు తమ సమస్యపై వినతిపత్రాన్ని అందజేశారు.ఆ వినతిపత్రాన్ని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మండల టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబుకు రైతులు అందచేశారు. రైతులు తమ విన్నపంలో తెలిపిన ప్రకారం పేరవరం గ్రామ పరిధిలో పండించిన వరి ధాన్యాన్ని వారు కోత మిషన్‌తో కోసి,కల్లాల వద్దే విక్రయించారు.కమిషన్ దారుల ద్వారా ధాన్యానికి సంబంధించిన సొమ్మును కూడా పొందినట్లు తెలిపారు.అయితే అనంతరం సచివాలయంలోని గ్రామ వ్యవసాయ సహాయకుడు అదే సర్వే నంబర్ల ఆధారంగా,వేరే రైతుల పేరుతో ఆ ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రం ద్వారా విక్రయించినట్లు ఆరోపించారు."మా భూముల్లో పండించిన ధాన్యాన్ని మేమే అమ్ముకుని డబ్బులు తీసుకున్నాం.కానీ అదే ధాన్యాన్ని వేరే రైతుల పేరుతో ప్రభుత్వ వ్యవస్థ ద్వారా ఎలా అమ్మారు?" అంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో నాయకులు అలమండ చలమయ్య,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,ధనేకుల భద్రం,యిజనగిరి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5 నుండి సమ్మర్ ఉచిత ఆర్చరీ, టైక్వాండో క్యాంపులు





**ఆలమూరు, మే 01 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఆర్చరీ సమ్మర్ ఫ్రీ కోచింగ్ టైక్వాండో, బాక్సింగ్ ఉచిత శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి వచ్చే నెల జూన్ 8వ తేదీ వరకు ఉదయం 5:30 నుండి 7 గంటల వరకు కొత్తూరు సెంటర్ పాత రైస్ మిల్లు వద్ద ఉచిత శిక్షణ క్యాంపులు ఉంటాయని 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల ఆసక్తి గల బాల బాలికలు ఫోటో ఆధార్ కార్డ్ జిరాక్స్ తో సీనియర్ మాస్టర్ ఎన్.సెంథిల్ కుమార్, కోచ్స్ పి.సత్య కాంత్, జి సతీష్,టి.సందీప్ కిరణ్ లను ఫోన్ నెంబర్లు 9989383418, 95333 64441 ద్వారా సాంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరియున్నారు.

## ఏలేశ్వరంలో ఘనంగా మేడే సంబరాలు-పాల్గొన్న మూది నారాయణస్వామి





**ఏలేశ్వరం, మే 01 (అఖండ భూమి న్యూస్):** మేడే సందర్భంగా ఏలేశ్వరం పట్టణంలో మార్కెట్ యూనియన్,తొట్టి రిక్షా జట్టు యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆ రెండు యూనియన్ల గౌరవ అధ్యక్షులు మూది నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు.శివాలయం వద్ద ఉన్న కార్మిక భవనం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎంఆర్ఓ కార్యాలయం మీదుగా బాలాజీ చౌక్ నర్సీపట్నం రోడ్ వరకు కొనసాగింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, ఐక్యతపై నినాదాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నందుకం సత్తిబాబు, గెద్ద రాము, కంది సత్తిబాబు, కోరాడ అప్పారావు,శిడగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.మేడేను పురస్కరించుకుని కార్మికుల ఐక్యత అత్యంత ముఖ్యమని,వారి హక్కుల కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణ స్వామి తెలిపారు.

## కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమాలు చేపడుదాం. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య






**పత్తికొండ మే 01 (అఖండ భూమి న్యూస్):** మే డే ర్యాలీని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ స భ్యులు కామ్రేడ్ పి.రామచంద్రయ్య ప్రా రంభించారు అనంతరం స్థానిక నాలుగు స్తంభాల దగ్గర బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కా ర్యదర్శి బి.గిడ్డయ్య ప్రపంచ కార్మికులా రా ఏకంకండి,కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమాలు చేపడుదామని ఏఐటియు సి.జిల్లాఅధ్యక్షులు ఎన్.కృష్ణయ్యలు పి లుపునిచ్చారు.శుక్రవారం ఏఐటీయూ సీ ఆధ్వర్యంలో 140వ మేడే వేడుకల ను ఘనంగా నిర్వహించారు. తేరుబజా ర్ నుండి నాలుగు స్తంభాల మండపం వరకు కార్మికలతో ర్యాలీ చేపట్టి ఏఐటి యుసి నియోజకవర్గ అధ్యక్షులునెట్టి కంటయ్య అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ఏఐటీయూసీ పతా కాన్ని సిపిఐ జిల్లాకార్యదర్శి బి.గిడ్డయ్య ఆవిష్కరించగా,కూరగాయల మార్కెట్ దగ్గర,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎ న్.కృష్ణయ్య పతాకాన్ని ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా బి. గిడ్డయ్య మాట్లా డుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభు త్వం కార్మికుల హక్కులను కాలరాసే వి ధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లే బర్ కోడ్ లుగా కుదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకా రం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల కు ఎనిమిది గంటల పని విధానం కొన సాగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అవలంబిస్తున్న కా ర్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాల ను ఉధృతం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రంగన్న,సిపిఐ జిల్లా కా ర్యవర్గ సభ్యులు నబి రసూల్, పత్తి కొండ, తుగ్గలి మండల కార్యదర్శులు యు. కారుమంచి,సుల్తాన్,పట్టణ కా ర్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమి తి సభ్యులు గురుదాస్, తిమ్మయ్య, పె ద్ద ఈరన్న, ఏఐటీయూసీ నాయకులు గుండు భాష, మాదన్న, రాజప్ప, సిద్ధ లింగప్ప, అంగన్వాడి వర్కర్స్ యూని యన్ నాయకురాలు కాంతమ్మ, సుంక మ్మ, వివిధ రంగాల కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## మాచవరంలో వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**మాచవరం మే 01 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం దేవస్థాన ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు కృష్ణ కాంత్ మరియు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ ప్రాంగణంలో దంపతుల సమేతంగా స్వామివారికి కళ్యాణం మరియు తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ వేడుకలకు వచ్చిన భక్తులకు దేవస్థాన కమిటీ మరియు దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రాత్రికి వెంకటేశ్వర స్వామిని పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొక్కపాటి బ్రదర్స్ మాచవరం గ్రామ పెద్దలు ఆలయ కమిటీ పాల్గొన్నారు

# నాతవరం మండలంలో ఘనంగా పింఛన్ల పంపిణీ జాతీయ స్థాయిలో మెరిసిన శృంగవరం పంచాయతీ





**మే 01 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ముఖ్య అతిథిగా పాల్గొని, స్వయంగా ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు చేతికే పింఛన్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం 75 రూపాయలతో మొదలైన పింఛను విధానం, నేడు వృద్ధులకు, ఒంటరి మహిళలకు 4,000 రూపాయలకు చేరిందని గుర్తుచేశారు. వికలాంగులకు 6,000 రూపాయలు, మంచానికే పరిమితమైన వారికి 15,000 రూపాయలు, డయాలసిస్ రోగులకు 10,000 రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందని వివరించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలైన తెలంగాణలో 2000, కేరళలో 1600, తమిళనాడులో 1000 రూపాయలు మాత్రమే ఇస్తుండగా, దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అర్హులకు ఈ స్థాయిలో ఆర్థిక సాయం అందుతోందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల 47 వేల 538 మందికి నెలకు 2 వేల 721 కోట్లు వెచ్చిస్తుండగా, నాతవరం మండలంలో 10 వేల 872 మందికి 4 కోట్ల 57 లక్షల రూపాయలు, అందులో శృంగవరం పంచాయతీలో 330 మందికి 13 లక్షల 70 వేల 500 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు గణాంకాలను వెల్లడించారు. ఇదే సభలో నాతవరం మండలం శృంగవరం పంచాయతీ సాధించిన అరుదైన జాతీయ స్థాయి ఘనతను స్పీకర్ ప్రత్యేకంగా ప్రస్తావించి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 14 వేల పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం కేవలం ఐదు పంచాయతీలను మాత్రమే జాతీయ అవార్డులకు ఎంపిక చేయగా, అందులో ఉత్తమ గ్రామ పాలన (గుడ్ గవర్నెన్స్) విభాగంలో శృంగవరం పంచాయతీ ప్రథమ స్థానంలో నిలిచి దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ (ఐఐఖూూఫ్రూ) సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. గ్రామంలో చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం, ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి డబ్బాల్లో వేసే విధానం, పారదర్శకంగా పన్నుల వసూలు వంటి ఉత్తమ పాలనా విధానాలు ఈ అవార్డు రాకకు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన కొనియాడారు. ఈ అద్భుత ప్రగతికి కృషి చేసిన కార్యదర్శులు మీనాక్షి, కవితలతో పాటు ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. మే డే (కార్మిక దినోత్సవం) పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిరంతరం శ్రమిస్తున్న శానిటరీ (పారిశుధ్య) కార్మికులను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభా వేదికపైకి పిలిచి ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి గౌరవించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో, రోగాల బారిన పడకుండా ప్రజలను కాపాడడంలో వారి పాత్ర అమూల్యమైనదని ఈ సందర్భంగా ఆయన శ్లాఘించారు. అంతేకాకుండా, నాతవరం మండలంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థిని గండికోట దివ్యశ్రీని సభాముఖంగా అభినందించి, భవిష్యత్తులో ఆమె ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కర్త సత్యనారాయణ,నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర, గ్రామ నాయకులు మండల నాయకులు అధిక సంఖ్యలో మహిళలు వృద్ధులు పాల్గొన్నారు.

# మేడే కార్మికుల ప్రతి చెమటచుక్కే డి.రమాదేవి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ మే 01 (అఖండ భూమి న్యూస్):** మే డే పురస్కరించుకొని బాపట్ల పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణలు జరిపిన అనంతరం కార్మికులతో అగ్రికల్చర్ కాలేజీ వద్ద నుండి పాత బస్టాండ్ వరకు వివిధ రంగాల కార్మికులతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ. ప్రపంచ దేశాల ప్రగతిచక్రం ఆగకుండా తిరుగుతోందంటే దానికి ప్రధాన కారణం కార్మికుల కష్టార్జితమే.నాగరికత పుట్టినప్పటి నుంచి నేటి ఆధునికత సాంకేతిక యుగం వరకు సమాజ సౌభాగ్యానికి పునాది వేసింది కార్మికుడి చెమటచుక్కే.ప్రతి ఏడాది మే ఒకటిన జరుపుకునే మేడే ఒక పండగ కాదు,అది శ్రమజీవుల ఆత్మగౌరవానికి ప్రతీక.ఎనిమిది గంటల పనిదినం కోసం,కనీస హక్కుల కోసం చికాగో వీధుల్లో కార్మికులు చిందించిన రక్తమే 'మేడే'.అయితే ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో,సంఘటనకో ముడిపెట్టలేం అన్నారు.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం డిమాండ్‌తో 1886,మే1న నలభై వేల మంది కార్మికులు నిరసన చేపట్టారు.దానికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత చికాగోలోని హే మార్కెట్‌లో లక్షలాదిమంది ప్రదర్శన నిర్వహించారు.ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది కార్మికులు చనిపోయారు,నలభై మంది గాయపడ్డారు.అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు,నిరసన ప్రదర్శనలు ఊపందుకున్నాయి. ఆ క్రమంలో చికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారి నెత్తురుతో నిండిన గుడ్డను ఎర్రజెండాగా లేవనెత్తి మే ఒకటిని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తర్వాతి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది.అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలు,నిరసన ప్రదర్శనలు చేపట్టడం మొదలైంది.మన దేశంలో చికాగో సంఘటన కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పని చేస్తామనే డిమాండ్‌తో 1862లోనే సమ్మె చేశారు.అయితే ఆ సమ్మె విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడిన తర్వాత కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం వల్ల మన దేశంలో 1923లో మొదటిసారి మే డే ను పాటించారు.అప్పటి నుంచి దేశంలో మే డేని పాటిస్తున్నారు.1985 తర్వాత చోటుచేసుకున్న ప్రయివేటైజేషన్,లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల కార్మిక చట్టాలు అంతగా అమలుకు నోచుకోవడం లేదు.కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలు మెరుగవ్వాలన్నది చాలా కాలంగా కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్‌గా మారింది అన్నారు.ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పెడుతున్నాయి.ప్రాణాలను ఫణంగా పెట్టి నాటి కార్మికవర్గ పోరాటాలు సాధించిన ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నప్పటికీ, గత పరిస్థితులు పునరావతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని విధానాన్ని కార్మిక వర్గం ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని అన్నార. కేంద్రంలో ఉన్న బిజెపి అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు రాష్ట్రంలో ఉన్న టిడిపి జనసేన కూటమి వత్తాసు పలుకుతూ కార్మిక హక్కులు హరించి నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మికులు రైతుల పట్ల వెట్టిచాకిరి విధానం తీసుకొచ్చే విధానాలను అనుసరిస్తున్నారని అన్నారు.కార్మికులు ఐక్య ఉద్యమాలతో తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు కార్మికుల ఐక్యమత్యమే కార్మిక ఉద్యమాలకు బలమని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు సి.హెచ్.గంగయ్య,బి.తిరుమలరెడ్డి, యం.బుచ్చిరాజు,సిహెచ్.బాబు, చిన్న,బ్రహ్మం,శ్రీనివాస్,రామకృష్ణ,కె. శరత్,కిరణ్ కార్మికులు పాల్గొన్నారు

# కార్మికులు మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి-ఏ.ఐ.టీ.యూ.సీ...!!




**నందికొట్కూరు మే 01 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పట్టణంలో తొమ్మిది ప్రాంతాల యందు ఏ.ఐ.టీ.యూ.సీ జెండా పథకావిష్కరణ చేయడం జరిగింది.కార్మికులు పురవీధుల గుండ ర్యాలీ నిర్వహించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నూతన లేబర్ కోడు రద్దు చేయాలని పెంచిన పని గంటల విధానాన్ని తగ్గించాలని కార్మికులు ఉవ్వెత్తున ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ పథకవిష్కరణ ముఖ్య అతిథిగా వచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు వి.రఘురామమూర్తి కార్మికుల నిర్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం ఎ.ఐ.టి.యు.సి పోరాడి సాధించిన కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా కుదించి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు.పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని అమలు అయిన రోజే మేడే అని వారు అన్నారు.140 సంవత్సరాల క్రితం నగరంలో కార్మికులు 8 గంటల పని విధానం కోసం 8 గంటల విశ్రాంతి కోసం ఉవ్వెత్తున ఉద్యమించారు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు చేయకుండా పోలీసులు కార్మికులపై కాల్పులు జరపగా కార్మికుల యొక్క రక్తం ఏరులై పారింది.ఆ రక్తతర్పణంలో కార్మికుడు తెల్ల గుడ్డను ఆ రక్తంలో తడిపినటువంటి జెండానే ఎర్రజెండా అని ప్రపంచానికి పోరాటానికి దిక్సూచిగా మారిందని వారు అన్నారు.అనంతరం బ్రిటిష్ ప్రభుత్వం వల్ల ప్రపంచవ్యాప్తంగా 140 వ మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.కార్మికుల ప్రాణ త్యాగాలు వృధా కాకుండా పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు.అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థలలోని ప్రైవేటీకరణ చేయరాదు కాంటాక్ట్ ఔట్సోర్సింగ్,కార్మికులని పర్మినెంట్ చేయాలని నూతనంగా ప్రకటించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని వారు పేర్కొన్నారు.ఈ 140 వ మేడే కార్యక్రమంలో నందికొట్కూరు మండల ఏ.ఐ.టీ.యూ.సీ అధ్యక్ష కార్యదర్శులు సి.నాగేశ్వరుడు,శ్రీనివాసులు ఏ.ఐ.టీ.యూ.సీ పట్టణ నాయకులు రాముడు,జలీల్,శివ,బాకర్,వీరస్వామి శంకర్ నాయుడు,సుంకన్న,వెంకటేశ్వర్లు,రవి,వీపనగండ్ల రాజు,శేఖర్,షేక్షావలి ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా నాయకుడు శేషన్న ఏ.పీ ప్రజానాట్య మండలి మండల నాయకులు ఎన్.మధుమోహన్,కురువ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవం140వ మే డే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య....!!



**నందికొట్కూరు మే 01 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో ప్రపంచ కార్మికుల140 వ మే డే దినోత్సవ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మద్దతుగా ర్యాలీలో పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నందికొట్కూరు పట్టణంలో సి.పి.ఐ (ఎంఎల్)లిబరేషన్ ఏ.ఐ.సీ.సీ.టు.యు ఆధ్వర్యంలో కార్మిక కర్షకులు మహిళలు వినోద్ మిశ్రా కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు సెంటరూ పటేల్ సెంటర్ పాత బస్టాండ్ లో ర్యాలీ ఊరేగింపుగా బయలుదేరుతు వెళ్లే సందర్భంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య 140 వ మే డే సందర్భంగా మద్దతుగా ర్యాలీలో పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులు శ్రమను పెట్టుబడి పేట్టి కుటుంబాలను పోషించు కుంటున్నారని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రయత్నిస్తానని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు నెరవేరుస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం.ఎల్)లి బరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు,ఎస్.బి.బి,లక్ష్మీదేవి,వి.రాణమ్మ,నూర్జహాన్,నవ్యసాన్ని,ముత్తు జాబి,జిల్లా నాయకులు లింగాల.శ్రీనివాసులు కాటేపోగు.సోమన్న,వి.ఏసన్న,టీ.నరసింహులు,షేక్షావల్లి,ఎస్.మహబూబ్ బాషా,కరుణాకర్ శివకుమార్,దావీదు,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెన్ గ్రీవెన్స్‌లో బదిలీలపై కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్పీ జి. బిందుమాధవ్



కాకినాడ, మే 01 (అఖండ భూమి న్యూస్):కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందుమాధవ్ ఐపీఎస్ ప్రతి శుక్రవారం సిబ్బంది సంక్షేమ దృష్ట్యా నిర్వహిస్తున్న మెన్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి వచ్చిన మొత్తం 12 మంది పోలీసు సిబ్బందికి బదిలీలపై ఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చారు.అందులో ఒక ఏఎస్సై,ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు,ఒక పీసీ,ఒక మహిళా పీసీని కాకినాడ జిల్లాకు కేటాయించారు.అదేవిధంగా ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక మహిళా పీసీని తూర్పు గోదావరి జిల్లాకు,అలాగే ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఒక పీసీ, ఇద్దరు మహిళా పీసీలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం వి వి సత్యనారాయణ మూర్తి, సీసీ టు ఎస్పీ శ్రీ కె. రాంబాబు,కార్యాలయం ఏ1 సీనియర్ అసిస్టెంట్ శ్రీ పి.వి.ఎస్.బి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో ఎరువుల విక్రయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

-కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం



**గొలుగొండ మే 01 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో ఎరువుల సరఫరాను క్రమబద్ధీకరించేందుకు అధికారులు ముమ్మర చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తహసీల్దార్ కాకర నూకరాజు, మండల వ్యవసాయ అధికారి సుధారాణి మరియు పోలీస్ సిబ్బందితో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం కృష్ణదేవిపేట పరిసర ప్రాంతాల్లోని ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసింది. నిల్వ ఉన్న స్టాక్ వివరాలను నమోదు చేయడం, సరైన ధరలకు అమ్మకాలు జరుగుతున్నాయో లేదో పరిశీలించడంతో పాటు యూరియా వంటి ఎరువులు రైతులకు సకాలంలో అందేలా చూడటంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

### ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో సరఫరా వ్యవస్థపై అధికారుల నిఘా

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించామని, మార్కెట్ యార్డులు మరియు గిడ్డంగుల్లో నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో విక్రయదారుల నుండి తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని, విక్రయాల్లో ఎలాంటి అక్రమాలు గమనించినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని వారు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకమైన పంపిణీ జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

అఖండ భూమి

శనివారం 02-05-2026

# అమలాపురం రూరల్ మండలంలో మిన్నంటిన మే డే వేడుకలు

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం మోదీ కుట్ర: దడాల సుబ్బారావు




**అమలాపురం మే 01 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా అమలాపురం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. వేమవరం గ్రామంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పాల్గొని సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఉపాధి హామీపై కుట్ర: గ్రామీణ పేదల పాలిట కల్పవృక్షం లాంటి ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని ఆయన విమర్శించారు. నిధుల తగ్గింపు, పని దినాల తగ్గింపు వంటి చర్యల ద్వారా ఈ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.

**రాష్ట్ర మహాసభల పిలుపు:** మే 11 12 13 అమలాపురంలో జరగబోయే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, మే 11 న జరిగే ప్రదర్శ న బహిరంగ సభకు తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా అమలాపురం మండలం వన్నె చింతలపూడి,,తాండవపల్లి, తాండవపల్లి, బట్టణవిల్లి, వేమవరం, వేమవరప్పాడు, జానిపల్లి,నడిపూడి, తదితర గ్రామాల్లో జండా ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెంవెంకటేశ్వరరావు, జి. దైవ కృప, పి. శివ, పి. అమూల్య, పెట్టా అందరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

హాజరైన గొల్లపల్లి బుజ్జి,జ్యోతుల పెదబాబు,అలమండ చలమయ్య బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి..




**ఏలేశ్వరం, మే 01 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం యుటిఎఫ్ భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో "కిశోరి వికాసం -- మన పిల్లలు మన భవిష్యత్తు" సమ్మర్ స్పెషల్ క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,తాజా మాజీ నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, టీడీపీ మండల,పట్టణ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,మూది నారాయణస్వామి,పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మర్ క్యాలెండర్ 2026లో భాగంగా మే 1 నుండి జూన్ 9 వరకు ప్రతి మంగళ, శుక్రవారం రోజుల్లో ఈ కార్యక్రమాన్ని 12 దశలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్యాంప్‌లో పరిచయం,జీవన నైపుణ్యాలు,ఆరోగ్యంపై అవగాహన,అమీబియా నివారణ,వ్యక్తిగత అవసరాలు, చట్టాలపై అవగాహన,ఆర్థిక నిర్వహణ,శారీరక వ్యాయామ ప్రాముఖ్యత,విద్య--కెరీర్ మార్గదర్శకాలు,స్మార్ట్ ఫోన్ వినియోగం,పొగాకు--మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం,గ్రామసభలపై అవగాహన వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.బాలికల కోసం "సఖి" పేరుతో ఉదయం సెషన్లు, బాలుర కోసం "యువ" పేరుతో మధ్యాహ్న సెషన్లు ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామరాజు వర్మ, మున్సిపల్ కమిషనర్,డాక్టర్ భవ్య, ఎంఈవోలు అబ్బాయి,వెంకట లక్ష్మీ, మెప్మా టిఎంసి ప్రసాద్,ఏపీఎం శ్రీనివాస్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకట్, ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు,వివోఏలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో అంగరంగ వైభవంగా సోమాలమ్మ తల్లి 8వ వార్షికోత్సవ వేడుకలు, జాతర మహోత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు




**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 01 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో ఎంతో ప్రసిద్ధిగాంచిన సోమాలమ్మ తల్లి అమ్మవారి 8వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహా పౌర్ణమి సందర్భంగా ఉదయం అమ్మవారికి హోమ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీ పాలచర్ల నాగేంద్ర చౌదరి, శ్రీమతి భారతి దంపతులు పీటలపై ఆసీనులై ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన హోమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ఆయన ఆయురారోగ్యాల కోసం ప్రత్యేకంగా ఆయుష్ హోమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4 గంటల నుండి అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన రాష్ట్రానికి ఎంతో అవసరమని, అమరావతి అభివృద్ధి దిశగా, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ కుటుంబ సమేతంగా గోత్రనామాలతో ఆయుష్ హోమం, పంచామృత అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ , టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ చేస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల స్ఫూర్తితో ఈ దైవ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీ ముమ్మిడివరపు లలిత్ బాబు తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోనేడ నుండి తామరాడ వెళ్లే ఏలేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులు, రోడ్డు పనులు పూర్తి - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలన




**కాకినాడ జిల్లా కిర్లంపూడి మే 01 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గోనేడ, పాలెం నుండి తామరాడ, రామచంద్రపురం వెళ్లే ఏలేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. కొత్త బీటీ రోడ్డు వేసి పెయింటింగ్ లతో బ్రిడ్జిని సుందరంగా తీర్చిదిద్దడంతో శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే శ్రీ జ్యోతుల నెహ్రూ బ్రిడ్జిని పరిశీలించి, చేపట్టిన మరమ్మత్తు పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తామరాడ మాజీ సర్పంచ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్ ఏటిపట్టు గ్రామాల ప్రజల తరపున ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా బ్రిడ్జికి ఇరువైపులా రాత్రులు బ్రిడ్జిపై ప్రయాణించే ప్రజలకు సౌకర్యార్థం సోలార్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని అనుకూల శ్రీకాంత్ తెలియజేయడంతో ఎమ్మెల్యే శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోదిరెడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బీమా సొమ్ము అందజేత



**జి.మాడుగుల, మే 01 (అఖండ భూమి న్యూస్):** జి మాడుగుల మండలం కర్నికలంక గ్రామంలో గురువారం రాత్రి సభ్యుడు ఉల్లి మచ్చ కొండబాబు మృతి చెందడంతో వాళ్ల కుటుంబానికి శ్రీ మహిళా మాతోట మాక్స్ సొసైటీ చింతపల్లి నుండి 10000 రూపాయలు ఇన్సూరెన్స్ (తక్షణ సహాయం) శుక్రవారం అందజేశారు శ్రీ మహిళా మాతోట మ్యాక్స్ రిలేషన్ మేనేజర్ ఎల్వీ సుబ్బారావు గారు తెలిపారు ఈ మ్యాక్స్ సొసైటీలో సభ్యత్వం తీసుకొని కంటిన్యూగా పొదుపుకడుతున్న సభ్యులకు సంవత్సరానికి నిబంధన ప్రకారంగా 200 రూపాయలు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించినట్లయితే సభ్యుల మరణాంతరం నామనీకి పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎవి రమణ గారు, ఎంపీటీసీ చిన్నబ్బాయి, ఎక్స్ ఎంపీటీసీ సాగేని సింహాచలం , రామకృష్ణ , మరియు గ్రామ పెద్దలు, శ్రీ మహిళా మాతోట మ్యాక్స్ ఫీల్డ్ ఆఫీసర్ కె, బుజ్జిబాబు , ఆఫీస్ సూపర్వైజర్ బి పుణ్యవతి లు పాల్గొన్నారు.

# రూ.30తో ప్రారంభమైన పెన్షన్ రూ.4000 చేసిన ఘనత చంద్రబాబు గారిదే

సోమరాయణంపేటలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా కిర్లంపూడి మే 01 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కిర్లంపూడి మండలం సోమరాయణం పేట గ్రామంలో నూతనంగా మంజూరైన పెంటకోట సత్యవతి డయాలసిస్ పేషెంట్, దాడి వెంకటరమణ పెరాల్సిస్ పేషెంట్, కాయల రాంబాబు తల సేమియా పేషంట్ తదితర లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రూ.30తో పెన్షన్లు ప్రారంభించి నేడు ఏకంగా రూ.4000కి చేర్చిన ఘనత చంద్రబాబుదే అని గతంలో రూ.3000 చేస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చి పేదలను దగా చేశాడు అని జ్యోతుల నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏప్రిల్ నుండే అమలు చేయడంతో ఆయన పాటుగా.. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పెన్షన్లు అమలు చేస్తున్నాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పేదల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కల్పిస్తుందని, అభివృద్ధికి అండగా నిలుస్తున్నాము. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన సాగిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్, పెనుగంటి బాబ్జి, పీలా మహేశ్వరరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# టైలర్ కూతురు నుంచి మండల టాపర్ వరకు -- అర్షియా విజయం

ఎంఈఓ ఆంజనేయులు 5,116 నగదు బహుమతితో ఘనంగా సత్కరన



**యర్రగొండపాలెం మే 01 (అఖండ భూమి న్యూస్):** వై.పాలెం మండలంలో 10వ తరగతి ఫలితాల్లో 587 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన అర్షియాను ఎంఈఓ ఆంజనేయులు ?5,116 నగదు బహుమతితో అభినందించారు. సాధారణ టైలర్ కుటుంబానికి చెందిన అర్షియా, 100 రోజుల ప్రణాళికతో క్రమశిక్షణగా చదివి ఈ విజయాన్ని సాధించడం విశేషమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆంజనేయులు, ఎంఈఓ-2 మల్లు నాయక్, ఇన్‌చార్జ్ హెచ్ఎం బదరయ్యతో కలిసి అర్షియా తల్లిదండ్రులను వారి టైలర్ షాపులోనే సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితులలోనైనా విజయం సాధించవచ్చని అర్షియా నిరూపించిందని యం ఈ ఓ అన్నారు. అర్షియా విజయం కష్టానికి కిరీటం అని మండలానికి గౌరవం తీసుకువచ్చిందని, ఆమెను ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా లక్ష్య సాధనలో ముందుకు సాగాలని సూచించారు. ఆమెకు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమశేఖర్,వెంకట్రాములు, శివశంకర్ నాయక్, అన్సారీ, చెన్నకేశవులు పాల్గొన్నారు

# పది'లో బాల యేసు పాఠశాల విద్యార్థుల సత్తా




**కొమరోలు మే 01 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో కొమరోలు మండలంలోని మోటు గ్రామంలోని బాల యేసు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. వి మధు ప్రియ పాఠశాల ఫస్ట్ 552,బి శరీన పాఠశాల సెకండ్ 546,పి విద్య సాగర్ స్కూల్ థర్డ్ 530,బి వెంకటేశ్వర్లు 524,కె సృజన 523,ఏ దిలీప్ 512, మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ఈ నిర్మల తెలిపారు.500 మార్కులు పైగా ఆరు మంది విద్యార్థులు సాధించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్వేత,విక్టర్ పాల్,శరత్, రవికుమార్, చంద్రకళ ,డి నాగేంద్ర విద్యార్థులను అభినందించారు.

# నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 01 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె మండలం మండలంలోని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు వెలసిన నందవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు స్కూలు మొత్తం 57 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, వారిలో 43 మంది ఫస్ట్ క్లాస్లో ఉతిర్ణత సాధించారు. వీరిలో 8 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ప్రథమ స్థానంలో కే. సౌమ్య, ద్వితీయ స్థానంలో ఎన్ .చరణ్ , తృతీయ స్థానంలో ఏ. సునీత, నాలుగోవ స్థానంలో పిబి మనేష్, ఐదవ స్థానంలో సి లత విద్యార్థులకు 500 కు పైగా మార్కులు రావడం జరిగింది. బనగానపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి వి కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంత మంచి ప్రతిభ కనబరిచినందుకు చాలా సంతోషంగా ఉంది దీని వెనుక ఉపాధ్యాయుల శ్రమ చాలా ఉంది నందవరం గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు నా ధన్యవాదాలు అని తెలియజేశారు స్కూల్ చైర్మన్ పిబి సీలమన్న , స్కూల్ ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసులు మరియు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు విద్యార్థులను, అభినందించారు

# ఆరేపల్లి నూకాలమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్.




**చెరుకుపల్లి, మే 01 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ఆరేపల్లి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నా బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు, అనగాని శివప్రసాద్ కు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మత్తి భాస్కరరావు, పూషడపు దుర్గాప్రసాద్, డెల్టా చైర్మన్ పంతాని మురళీధర్ రావు, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు గుర్రం మురహరి, పలువురు కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనముగా మే డే దినోత్సవం



**గండేపల్లి మే 01 (అఖండ భూమి న్యూస్):** ఘనముగా మేడే దినోత్సవం గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దన ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నొక్కు భాగ్యవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పులి ప్రసాద్ మొదట జండా ఆవిష్కరించి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులు, త్యాగాలు మరియు శ్రమను గౌరవిస్తూ జరుపుకునే దినం. 1886లో అమెరికాలోని చికాగోలో పని గంటలను 8 గంటలు నిర్ణయించాలని జరిగిన పోరాటంలో భాగంగా ఇది ప్రారంభమైంది. ఈ రోజు కార్మికవర్గ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది 1886 మే 1న, చికాగోలో కార్మికులు 8 గంటల పనిదినం కోసం నిరసన చేపట్టారు , 1889లో అంతర్జాతీయ సోషలిస్ట్ కాన్ఫరెన్స్ మే 1ని కార్మిక దినోత్సవంగా ప్రకటించింది.భారతదేశంలో మొదటి మే డే వేడుకలు 1923లో మద్రాసులో (చెన్నై) లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందుస్థాన్ ఆధ్వర్యంలో జరిగాయి.కార్మికుల కనీస వేతనాలు, మెరుగైన పని పరిస్థితులపై అవగాహన కల్పించడం మరియు శ్రమజీవుల త్యాగాలను స్మరించుకోవడం చాలా దేశాల్లో ఈ రోజున ప్రభుత్వ సెలవుదినం ఉంటుంది, కార్మిక సంఘాలు ర్యాలీలు మరియు సమావేశాలు నిర్వహిస్తారు.భారతదేశంలో మే 1ని కార్మిక దినోత్సవంగానే కాకుండా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవాలుగా కూడా జరుపుకుంటారు.అని పులి ప్రసాద్ అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సురేంద్ర కార్మికులను ఉద్దేశించి మాట్లాడినారు హెచ్ఎస్ చల్లారావు హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ జ్యోతి రమణశ్రీ జోషి తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు తప్పదు

ఏడుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నమోదు చేసిన పెద్దాపురం ఎస్సై మౌనిక

జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్



**కాకినాడ, మే 01 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా కొనసాగుతున్నాయి.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురిపై పెద్దాపురం ఎస్సై వి మౌనిక కేసులు నమోదు చేశారు అనంతరం వారిని కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు.ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.50,000 జరిమానా విధించగా,మరో ఇద్దరికి ఐదు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారు.వారిని పెద్దాపురం సబ్ జైలుకు తరలించారు.మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రాణాలకు ప్రమాదమని, ఇకపై ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసులు హెచ్చరించారు.

# శ్రామిక శక్తికి గౌరవం - కార్మిక పక్షపాతి మన కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు




**అమలాపురం మే 01 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే ఆనందరావు గారి క్యాంపు కార్యాలయం వద్ద గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు టిఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశ ప్రగతి చక్రం వెనుక ఉన్న అసలైన శక్తి కార్మికులేనని, తమ రక్తాన్ని చెమటగా మార్చి లోకానికి వెలుగునిచ్చే ప్రతి చేతికి సలాం చేస్తున్నామని కొనియాడారు. కార్మికుల శ్రమకు తగిన గౌరవం మరియు గుర్తింపు లభించాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమని పేర్కొన్న ఎమ్మెల్యే గారు, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి మరియు వారి కుటుంబాల సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు. పని ప్రదేశాల్లో రక్షణ, మెరుగైన వేతనాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కార్మికుడికి అందేలా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శులు మెట్ల రమణబాబు, చెరుకూరి సాయిరాం, పెచ్చెట్టి విజయలక్ష్మి,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాలరామం, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చటి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చల్లంగి సాయిబాబు, ఆత్మ చైర్మన్ చిక్కం సుధా రాణి, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, కర్రీ రామస్వామి, పొలమూరి ధర్మపాల్, అధికారి బాబ్జి, అబ్బాయి వెంకన్న, గుత్తుల నాగేశ్వరరావు, గెల్ల మీనా కుమారి, వలవల శివరావు, ఏరుబండి వెంకటేశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, మాద మాధవి, పలివెల శ్రీనివాసరావు, నల్లా చిట్టి, టిఎన్‌టియుసి నాయకులు, వివిధ రంగాలకు చెందిన కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి-పోరాడితే పోయేదేమీ లేదు,బానిససంకెళ్లు తప్ప-డి.హరినాద్ పిలుపు....!!

మేడే వర్థిల్లాలి...!!

నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని...!!



**నందికొట్కూరు మే 01 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ కార్మికులారా ఏకంకండి..!పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప.! అని సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ పిలుపు నిచ్చారు.రాష్ట్రమంతా ఏ.ఐ.సి.సి.టీ.యు ఆధ్వర్యంలో140వ మేడే ఉత్సవాలు విజయ వంతంగా జరిగాయని సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట లోతెలియజేశారు.చికాగో నగరంలో రక్తం చిందించి సాధించిన ఎనిమిది గంటల పనిని ఎన్డీఏ పాలనలో చంద్రబాబు ప్రభుత్వం 10 గంటలకు పెంచటాన్ని మహిళల్ని నైట్ షిఫ్ట్ లో పనిచేయాలని ఆదేశించటం కార్మిక వ్యతిరేక చర్యగా డి.హరినాథ్ పేర్కొన్నారు.ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ల లాభాల వేటలో కార్మిక లోకాన్ని బలి చేయాలని చూస్తే కార్మికులు తిరగబడతారని డి.హరినాథ్ హెచ్చరించారు.నోయిడాలో కార్మిక హక్కుల కోసం నినదించిన 400 మంది కార్మికులను అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా మేడే విజయ వంతం చేసిన కార్మికులందరికీ డి.హరినాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 01 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని నూతనంగా డయాలసిస్ పేషెంట్ బోదిరెడ్డి పెద్దరాజుకు10,000 పెన్షన్ అందజేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, "పేదల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అమలు చేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వ తేదీన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వానికే సాధ్యమైంది" అని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ పేషెంట్లు తదితర అర్హులందరికీ నెలకు రూ.4,000 నుండి రూ.15,000 వరకు పెన్షన్లు అందుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు క్యూలైన్లలో పడిగాపులు కాయాల్సి వచ్చేదని, కానీ నేడు సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 6 గంటలకే ఇంటి వద్దే పెన్షన్ అందుతోందని గుర్తు చేశారు. లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కుటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్వా చినబాబు, జ్యోతుల నాగబాబు, జ్యోతుల సత్యమూర్తి, పంతం సత్యనారాయణ, ఇన్చార్జి సెక్రెటరీ శివ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 02-05-2026

# మాచవరంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన డాక్టర్ నరసింహారావు



**మాచవరం మే 01 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్సీ టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి సహకారంతో శుక్రవారం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను మాజీ సర్పంచ్ ఎంపీటీసీ డాక్టర్ చల్లపల్లి నరసింహారావు డిసిసి మాజీ అధ్యక్షులు పుసులూరి రామయ్య ప్రారంభించారు. క్రీడా పోటీలు ప్రారంభించిన అనంతరం క్రీడాకారులకు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపి కరచాలానా నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి ప్రైజ్ 50 వేల రూపాయలు ఈ ప్రైసులు స్పాన్సెస్ట్ చేసిన వారు మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి రెండో బహుమతి 30 వేల రూపాయలు స్పాన్సెట్ చేసినవారు షేక్ అబ్దుల్లా పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మూడో బహుమతి 20000 చిట్టిపోలు నరసింహారావు కేకే చిల్లీస్. నాలుగో బహుమతి పదివేల రూపాయలు గుండా చిన్ని కుమారుడు పవన్ కుమార్ షీల్డ్ పాన్సైడ్ పులిపాటి దత్తు చిల్లీస్ కంపెనీ వారు అందజేశారు. క్రీడా పోటీల్లో మొదటి రోజు మల్లవోలు వర్సెస్ వేమవరం పోటీ పడగా మల్లవోలు టీం విజయం సాధించారు అలాగే గంగిరెడ్డిపాలెం వర్సెస్ మాచవరం పోటీ జరగక మాచవరం క్రికెట్ టీం విజయం సాధించారు ఇంకా పలు జట్లు క్రికెట్ ఆడాల్సి ఉంది ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు పోతు గుంట లక్ష్మయ్య తాటిమల్ల శౌరిబాబు ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు

# వీక్ బూత్‌ల బలోపేతంపై దృష్టి-ఇళ్ల అప్పారావు



**అడ్డతీగల, మే 01 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని అడ్డతీగల మండలంలో దాకోడు, వీరవరం,దుశ్చర్తి, అడ్డతీగల పంచాయతీలలో వీక్ బూత్‌లపై సమీక్ష సమావేశాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశాలకు చైర్మన్ సుబ్బారెడ్డి సాగర్, ఫోకస్ బూత్స్ అబ్సర్వర్ ఇళ్ల అప్పారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల అప్పారావు మాట్లాడుతూ బలహీనంగా ఉన్న బూత్‌లను బలోపేతం చేయడానికి కట్టుదిట్టమైన కార్యాచరణ అవసరమన్నారు. బూత్ స్థాయిలో ప్రభావం చూపగల వ్యక్తులను గుర్తించి పార్టీలో చేర్చడం ద్వారా పార్టీ బలం పెంపొందించాలన్నారు. సమావేశంలో గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, కుటుంబ సాధికార సారధి సభ్యులు పాల్గొన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, ఉపాధ్యక్షుడు గొర్లె సాగర్, క్లస్టర్ ఇంచార్జి గుంజిగెడ్డ గంగరాజు, కో-క్లస్టర్ ఇంచార్జి బేలేం సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు సాకేటి రాజా, మహిళా అధ్యక్షురాలు చెక్క వీరలక్ష్మి, బిత్తిరి భూదేవి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బోండ్ల ప్రభాకర్, వంక సతీష్, కాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జోగంపేటలో ఘనంగా మేడే వేడుకలు: కార్మికులే దేశానికి వెన్నెముక



**గొలుగొండ మే 01 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల పరిధిలోని జోగంపేట గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ దుర్గా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు బుంగ మాణిక్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు కార్మికుల కష్టమే వెన్నెముక వంటిదని, దేశ ప్రగతిలో వారి పాత్ర అద్వితీయమైనదని కొనియాడారు. కార్మికులందరూ ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని, వారి సంక్షేమం మరియు జీవనోపాధి మెరుగుదల కోసం తమ సంఘం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ వేడుకల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేడే ప్రాముఖ్యతను చాటిచెప్పే విధంగా ఉత్సాహంగా ప్రసంగించారు. కార్మిక ఐక్యత వర్ధిల్లాలంటూ చేసిన నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమంలో బట్ట గంగాధర, బుంగ గంగరాజు, చెట్టి నాగు, ఇసంపెల్లి గణేషు, బుంగ రామకృష్ణ, బుంగ దారబాబులతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు ఇతర కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే వేడుకలను విజయవంతం చేశారు. చివరగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు.

# ఐకమత్యంతోనే కార్మికులు తమ హక్కులు సాధించగలుగుతారు: ఏంఆర్కే మూర్తి



**చెరువుపల్లి , మే 1, (సిహెచ్ రాంబాబు. రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి : అఖండ భూమి న్యూస్)** కార్మికులు సంఘటితం ద్వారానే తమ హక్కులను సాధించుకో గలుగుతారని టిడిపి సీనియర్ నాయకులు ఎం ఆర్ కె మూర్తి అన్నారు. మే డే సందర్భంగా మండల కేంద్రమైన చెరుకుపల్లి సంపద సృష్టి కేంద్రం వద్ద పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అవగాహన లేకపోవడం ద్వారా కార్మికులు ప్రభుత్వపరంగా ఎంతో ప్రయోజనకరమైన పథకాల ప్రయోజనాలును పొందలేకపోతున్నారన్నారు. కార్మికుల కోసం కనీస వేతన చట్టం, కుటుంబ సంక్షేమం, పిల్లల విద్య ప్రయోజనాలు, కుటుంబ సంక్షేమ ప్రయోజనాలతో కూడిన పలు పథకాలను ప్రభుత్వాలు ఎప్పటినుంచో ప్రవేశపెట్టేయన్నారు. వాటిని కేవలం అవగాహనతో మరియు కార్మికుల ఐకమత్యంతో మాత్రమే సాధించుకోగలుగుతారని సూచించారు. ఈ సందర్భంగా మే డే పతాకాన్ని ఎగరవేసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రెటరీ మల్లాది రామకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య, జనసేన పార్టీ నాయకులు మొఖమాటం పృధ్వి, కొట్రా నాంచారయ్య, జజ్జర శ్రీనివాసరావు, పంచాయతీ కార్మికులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



**యర్రగొండపాలెం మే 01 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు శుక్రవారం వైసీపీ శ్రేణులు కోలాహలంగా నిర్వహించారు. ముందుగా మిల్లంపల్లి టోల్ గేట్ దగ్గర ఎమ్మెల్యే తాటిపర్తికి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి పట్టణంలోని దివంగత మహానేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేను భారీ గజామాలతో సత్కరించారు. అక్కడ నుండి నాయకులు,కార్యకర్తల నినాదాల మధ్య బాణాసంచా కలుస్తూ వైష్ణవి ఫంక్షన్ హాలు వరకు ర్యాలీతో వెళ్లారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పెద కాకాని శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యే చంద్రశేఖర్ తో భారీ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దద్దలా నారాయణ,జడ్పీటిసి విజయ్ భాస్కర్,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మూర్తి రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్లు ముసలారెడ్డి,దోమకాల వెంకటేశ్వర్లు,వెంకట రమణారెడ్డి,కృష్ణారెడ్డి,నాయకులు కందూరి కాశీ విశ్వనాద్,ఓబుల్ రెడ్డి,ఆంజనేయరెడ్డి,సుబ్బారెడ్డి,కోటిరెడ్డి,అయిదు మండలాల నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# గొలుగొండలో ఇంటింటికీ పింఛన్ల పంపిణీ: లబ్ధిదారుల ముంగిటకే ప్రభుత్వ భరోసాలి

-అధికారులు మరియు నాయకుల సమక్షంలో ఘనంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**గొలుగొండ మే 01 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలో శుక్రవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి నేరుగా పింఛన్ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) శ్రీనివాసరావు స్వయంగా పాల్గొని వృద్ధులకు, వితంతువులకు మరియు వికలాంగులకు పింఛన్ డబ్బులను పంపిణీ చేశారు. ఆయనతో పాటు అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి తదితరులు



లబ్ధిదారులను పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి జాప్యం జరగకుండా, అత్యంత పారదర్శకంగా ఈ పంపిణీ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

**మండలంలో 90.91 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి- ఎంపీడీవో శ్రీనివాసరావు**

మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని ఎంపీడీవో శ్రీనివాసరావు వెల్లడించారు. మండలంలో 90.91 శాతం మేర పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని ఆయన గణాంకాలను వివరించారు. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా అధికారులు, నాయకులు తమ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ నగదును అందజేయడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ పట్ల చూపిస్తున్న చొరవపై వారు సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇతర ప్రభుత్వ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు.

# నంద్యాల నియోజకవర్గ పేద,మధ్య తరగతి ప్రజలకు ప్రతి నెలా 2000 వేల రూపాయల మందుల రూపంలో పంపిణీ ప్రారంభం..



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు నంద్యాల మే 01 (అఖండ భూమి న్యూస్):** ప్రతి నెలా 1 వ తారీఖు నుండి 30 వ తారీఖు వరకు ఎప్పుడైనా ట్యాబ్లెట్లు, మందులు తెచ్చుకొనే వెసులుబాటు అవసరమైన ప్రతి అర్హునికి ఈ ఒక్కరి ఈ అవకాశం పట్టణంలోని నూనె పల్లె కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త గోళ్ళ రాజేష్ కార్యాలయంలో నిరుపేద,మధ్యతరగతి ప్రజలకు ప్రతినెల 2000 రూపాయల టాబ్లెట్లు మందుల రూపంలో తెచ్చుకొనే వెసులుబాటు ప్రారంభించారు. నంద్యాల నియోజకవర్గంలో ఇప్పటికే గడిచిన ఏడు నెలల నుండి నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త గోళ్ళ రాజేష్ ఆదేశాలతో కార్యక్రమాల నిర్వాహకులు రిపోర్టర్ నూర్ భాషా ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు,ఆర్థిక సహాయ సహకారాలు నిరంతరాయంగా ప్రజలందరికి చేరుతున్నాయి. అందుకు ప్రజల ఆథరణ,అభిమానాలతో కొనసాగుతున్న విషయం నంద్యాల ప్రజలందరికీ విదితమే. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు నూర్ భాషా మాట్లాడుతూ ఎవరు ఎంత సంపాదించిన నేను నా కుటుంబం అని ఆలోచించే వారే ఎక్కువ ఉన్నారు ఈ కాలంలో కాని ఎదుటి వ్యక్తి కోసం వారి కష్టాలను అర్థం చేసుకొని వారికి సహాయం చేసేటువంటి విషయంలో చాలా ముందువరుసలో గోళ్ళ రాజేష్ ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. అందుకు ఎన్నో రకాల కార్యాక్రమాలు నిదర్శనంగా, ఆదర్శప్రాయంగా నిలిచాయన్నారు. గతంలో దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతూ మందులు టాబ్లెట్ కొనుగోలుకై ఇబ్బంది పడుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు ప్రతి ఒక్కరికి 2000 రూపాయల ప్రకారం మూడు విడతలు ఇచ్చామని కానీ అందులో కొన్నిరకాలుగా ప్రజలకు అక్షరాస్యత లేకపోవడం వయసు ఎక్కువగా ఉండటం వల్ల వారికిచ్చిన చెక్కులను బ్యాంకులలో మార్చుకునేందుకు ఇబ్బంది పడుతున్నారన్న విషయం గోళ్ళ రాజేష్ అన్న దృష్టికి రావడం వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు అని సదుద్దేశంతో వారికి ఏవైతే అవసరమైన మందులు, టాబ్లెట్ కొనుగోలు చేసుకునేందుకు నేరుగా సంబంధిత మెడికల్ షాప్ లలో తమ మెడికల్ రిసిప్ట్ ను తీసుకొనిపోయి కొనుగోలు చేసే విధంగా కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇలాంటి సులభకరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో బాగుండాలని సదుద్దేశంతో గోళ్ళ రాజేష్ మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ విధంగా మెడికల్ టాబ్లెట్లు ,మందులు కొనుగోలు చేసుకునేందుకు పరిమితికి మించి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా వారికి సంబంధించిన మందులను కొనుగోలు చేసుకునేందుకు సులభతరంగ ఉంటుందని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని కార్యక్రమాల నిర్వాహకులు రిపోర్టర్ నూర్ భాషా తెలియజేశారు. అదేవిధంగా ఎవరు కూడా ఆకలితో ఉండకూడదని ఆర్థికంగా ఎంత భారమైనప్పటికీ కూడా గోళ్ళ రాజేష్ అన్న కేవలం ఒక్క రూపాయికే ప్లేట్ పుల్కా, కర్రీ, పప్పు, కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం (అన్నం పప్పు,కర్రీ) ఏర్పాటుచేసి గడచిన ఏడు నెలల నుండి నిరంతరాయంగా ఈ కార్యక్రమానికి కొనసాగుతున్నాయని తెలిపేందుకు చాలా సంతోషకరంగా ఉందని. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని మరింత వినూత్నంగా మరింత ఎక్కువ మంది ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అందరికీ కూడా అతి తక్కువ ధరకే ప్రతి ఒక్కరు కడుపునిండాలని అతి త్వరలోనే మొబైల్ క్యాంటీన్ ప్రారంభిస్తున్నట్లు కూడా వారు తెలిపారు. మొబైల్ క్యాంటీన్ వాహనము నంద్యాల పట్టణంలోని ప్రతి ప్రధాన కూడలిలో అరగంటసేపు ఉండి ప్రతి ఒక్కరికి ఒక రూపాయికే వారి ఆకలి తీరుస్తూ ప్రతిరోజు కూడా మొబైల్ క్యాంటీన్ వాహనము సంచరిస్తూ ఆకలితో ఉన్న ప్రతి ఒక్కరి ఆకలిని తీర్చడమే ముఖ్య ఉద్దేశంగా ఈ మొబైల్ వాహనం ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలందరినీ రైతులను, నిరుద్యోగులను,మరి ఎంతోమందిని ఆర్థిక సహాయ సహకారాలు కావచ్చు,సేవా సాయ సహకారాలు కావచ్చు నిర్వహించడంలో ఎప్పుడు కూడా వెనకడుగు వేసేది లేదని కార్యక్రమాల నిర్వహణ లో ఎంత ఖర్చు భారమౌతున్నప్పటికి వాటన్నిటినీ అధిగమించి ప్రతి కార్యక్రమంను తన కంఠంలో ప్రాణం ఉండగా ముందుకు తీసుకు వెళ్తామని గోలళ్ళ రాజేష్ అన్న తనకు హామీ ఇచ్చారని కార్యక్రమాల నిర్వాహకులు నూర్ భాషా తెలియజేశారు. ఈ సందర్భంగా నూర్ భాషా మాట్లాడుతూ తాను కొంతమంది లబ్ధిదారులతో ఈ కార్యక్రమాలపై వారి స్పందన అడిగినప్పుడు ప్రజలు ఇచ్చే సమాధానం చాలా ఆనందంగా ఉంటుందని తమ కుటుంబంలో ఒక సభ్యుడుగా తమ పెద్దన్నగా వారికి అండదండగా ఉన్నందుకు ప్రజలు గోళ్ళ రాజేష్ అన్న మీద ఎంతో అభిమానం చూపిస్తూ భగవంతుడు వారిని చల్లగా చూడాలని తమ కుటుంబ సభ్యులుగా గోళ్ళ రాజేష్ అన్నని ఆశీర్వదిస్తూ ఉంటే చాలా సంతోషంగా ఉంటుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు నా ద్వారా చేయిస్తున్నందుకు గోళ్ల రాజన్నకి తాను జన్మతహ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుస్సేన్,మదిన్ షావలి,రమణ, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక ల విద్య నైపుణ్యత పై ప్రత్యేక దృష్టి ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి



**మాచవరం మే 01 (అఖండ భూమి న్యూస్):** బాలికల విద్య వారి నైపుణ్యత పై ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ మాచవరం సెక్టార్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం మాచవరం సచివాలయం లో కిషోర్ వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ సెంటర్లో నిర్వహించాలని సూచించారు అలాగే బాల్య వివాహాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు చిన్నారులకు మొబైల్స్ కు దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు దగ్గర వారికి మంచి అలవాటులను నేర్పాలన్నారు అలాగే అంగన్వాడీ సెంటర్లో బాలింతలకు గర్భవతులకు సకాలంలో కౌశిక్ ఆహారాన్ని అందజేయాలని సూపర్వైజర్ వెంకటలక్ష్మి కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు

# చిన్నతనం నుండి ఆధ్యాత్మికత ద్వారా సృజనాత్మకతను పెంపొందించుకోవచ్చు



**చెరుకుపల్లి ,మే 01 (అఖండ భూమి న్యూస్):** బాల్యం నుండే ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో సత్ప్రవర్తన మరియు సృజనాత్మకతను కలిగి ఉంటారని ఆధ్యాత్మికవేత్త చిలుకోటి లక్ష్మీనారాయణ అన్నారు. భగవద్గీత బాలల శిక్షణ కార్యక్రమంలో భాగంగా చెరుకుపల్లి కాపుల బజారు రాముల వారి ఆలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సనాతన ధర్మం మనిషి మనుగడను, మనిషి నడవడికను స్పష్టం చేస్తుందని తద్వారా ప్రకృతి పరిరక్షణకు సనాతన ధర్మం ఎంతగానో దోహదపడుతున్నారు. ముఖ్యంగా బాల్యం నుండి భగవద్గీత అవగాహన ద్వారా వయస్సు పెరిగిన కొంది వారి యొక్క సత్ప్రవర్తన సమాజానికి ఎంతో మేలు చేస్తుంది అన్నారు. అంతేకాకుండా ప్రకృతిని ప్రేమించడం తోటి ప్రాణులను సమానంగా చూడటం వలన మానవ జన్మ సార్థకత ఏర్పడుతుందన్నారు. అనంతరం పీటా న్యూటన్, సత్యవతి దంపతులు చిన్నారులకు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కోట విజయ్ కుమార్, వేణు, వెంకటసుబ్బయ్య, వాలి బాబు, ధన కుమార్, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల ఆదర్శనగర్ కాలనీలో మేడే ఉత్సవాలు



**పిడుగురాళ్ల, మే 01 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల ఆదర్శ నగర్ కాలనీ నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ కామ్రేడ్ కొర్రపాటి చిన్న జాను చేతుల మీదుగా ఏఐటియుసి (ూ×ఖజ) పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మేడే ప్రత్యేకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ పిడుగురాళ్ల పట్టణ శాఖ కార్యదర్శి షేక్ కరీముల్లా, పార్టీ సీనియర్ నాయకులు అందుగల శ్రీను, గురజాల నియోజకవర్గ మహిళా సమాఖ్య నాయకురాలు షేక్ మున్ని, పార్టీ నాయకులు ఫణిదం కోటేశ్వరరావు, మిరియాల పుల్లయ్య, బుట్టి నాగభూషణం, గోదా కృష్ణ, ఆదూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమం కూటమితోనే సాధ్యం

**చెరుకుపల్లి మే 01 (అఖండ భూమి న్యూస్):** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రభుత్వం అందిస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు అన్నారు. శుక్రవారం మండలంలోని గాంధీ నగర్ లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పెన్షన్ దారులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సభాని,టిడిపి నాయకులు పూషడపు కుమారస్వామి, సనకా శ్రీనివాసరావు, మతి శ్రీను, ఆలుమోలు దుర్గారెడ్డి, మత్తి పవన్, సీతారామయ్య, సచివాలయం సిబ్బంది, స్థానికుల పలువురు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో చీ= భరోసా పింఛన్ లను పంపిణి చేసిన టీడీపీ నాయకులు...



**యర్రగొండపాలెం మే 01 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పట్టణంలోని క్లస్టర్ ఇంచార్జి -2 షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్) , టీడీపీ సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను ఆధ్వర్యంలో 20వ బూత్ ఇంచార్జ్ పమిడిమర్రి కోషోర్ కేసన పల్లి. మల్లిఖార్జున పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీ= భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమం ఉదయం 7 గంటల నుండే సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ శ్రేణులు పాల్గొని పింఛన్ దారులకు పింఛన్ లను పంపిణి చేశారు. కార్యక్రమంలో కేసన పల్లి. మల్లికార్జున మండల జనసేన అధ్యక్షులు ఆకుల రమేష్ , కో క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ , మండల బీసీ సెల్ అధ్యక్షులు దొంతా వెంకట్రావు గౌడ్ , గోళ్ళ సుబ్బారావు , టీడీపీ నాయకులు నక్కా రాములు , కేశనపల్లి మల్లికార్జున గారు, 3వ వార్డు మాజీ సభ్యులు చేదూరి కిషోర్ , విజయ్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి'లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు : బిసి రాజారెడ్డి



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 01 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె నియోజవర్గంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేటలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యనభ్యసిస్తున్న యెగిలిశెట్టి సాయి చేతన్ అనే విద్యార్థి పదో తరగతి ఫలితాల్లో 600 గాను 590 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మేరకు సాయి చేతన్ ను బిసి రాజారెడ్డి సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాశాఖలో తీసుకువచ్చిన సరికొత్త మార్పులతో పాటు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా విద్యను బోధించడం విద్యార్థులు కష్టపడి విద్యనభ్యసించడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పొంగిపోకుండా ఇంటర్మీడియట్, డిగ్రీ, తదితర ఉన్నత విద్యా కోర్సుల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదని ఆ సమయంలో తప్పటడుగులు వేయకుండా మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని వారి భవిష్యత్తుపై కలలు కంటుంటారని, కన్నవారి కలలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపైనే ఉంటుందన్నారు. గురువులను గౌరవిస్తూ వారు సూచించిన మార్గంలో నడిచి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులేదన్నారు. మా తల్లిదండ్రులు కీ.శే. బిసి గురెడ్డి, బిసి లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రతి ఏటా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తునామన్నారు. ఈ ఏడాది కూడా త్వరలోనే బనగానపల్లె నియోజవర్గ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.50,000, ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.5000 వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని బిసి రాజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యెగిలిశెట్టి వెంకటేశ్వర్లు, హెచ్ఎం కానాల సోమశేఖర్ రెడ్డి, గోకులదిన్నె మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు వి. సుబ్బారాయుడు, క్రిష్ణయ్య బి.సుధాకర్ , కె.శేఖర్, ఓ.నూర్ అహమ్మద్, ఓ.అబ్బాస్, ఓ.ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ మిర్యాలగూడ మే 01 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క నేడు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించారు..ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారికి ఘనంగా స్వాగతం పలికారు..నియోజకవర్గానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి నియోజకవర్గ సరిహద్దు వద్ద పార్టీ శ్రేణులు,నేతలు,పూర్ణకుంభంతో,పూలమాలలతో ఘన స్వాగతం పలికారు..అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అభివృద్ధి, నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం మరియు పార్టీ బలోపేతంపై చర్చించారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు..ఉప ముఖ్యమంత్రి పర్యటనతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొందని వారు ఆనందం వ్యక్తం చేశారు..ఈ భారీ స్వాగత కార్యక్రమంలో జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు..వేలాదిగా తరలివచ్చిన జనసందోహంతో మిర్యాలగూడ పట్టణం కాంగ్రెస్ పార్టీ జెండాలతో సందడిగా మారింది...

# అమరవీరుల త్యాగ స్ఫూర్తితో - 8 గంటల పని దినాన్ని కాపాడుకుందాం

కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం..

కామ్రేడ్ చంద్రశేఖర్ సిఐటీయు జిల్లా అధ్యక్షులు..

మే డే సందర్భంగా సీఐటీయు జెండా ఆవిష్కరణ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 01 (అఖండ భూమి న్యూస్):** సీఐటీయు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయు మేడే సందర్భంగా జరిగిన జెండావిష్కరణ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. 1886 లో చికాగో నగరంలోని హె మార్కెట్ వద్ద కార్మికులు 8 గంటల పని దినం కోసం ప్రదర్శన చేస్తుంటే పోలీసులు చేసిన కాల్పుల్లో 7గురు కార్మికులు అమరులైన త్యాగ ఫలితంగా మే డే వచ్చింది అని అన్నారు. కానీ నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను 29 చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలముగా వారికీ లాభాలు కోసం 4 లేబర్ కోడ్స్ తెచ్చింది అని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సంఘటితంగా పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు , బెరసరలు చేసే హక్కు, కార్మికుల తొలగింపులు, ఉద్యోగం భద్రత ఇంకా అనేక కార్మికులు సౌకర్యాలు కోల్పోవడం జరుగుతుంది అని అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేయాలిసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెక్రెటరీ ముధం అరుణ్ జిల్లా నాయకులు రాజనర్సు, మంద శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, సత్యం మున్సిపల్ నాయకులు మహబూబ్ సంతోష్ దీవెన వాటర్ వర్క్స్ నాయకులు ఆయాజ్ ప్రభాకర్ నర్సింగరావు గంగాధర్ ఖలీల్ శ్రీధర్ అమాలి సంఘం నాయకులు రమేష్ నర్సింలు స్వామి లింగం రాజేష్ గంగారాం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీశ్వర్ సాయిబాబా ఈశ్వర్ ఎల్ఐసి నాయకులు నర్సింగరావు నర్సింలు నయీమ్ మెడికల్ రిప్రజెంటిటీ నాయకులు రవీంద్ర చారి మహేందర్ రెడ్డి సంతోష్ మరియు ఇతర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 01 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం దోమకొండ లో శుక్రవారం పలువురు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించుకొని గృహప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన బోరెడ్డి మానస దంపతులకు నూతన వస్త్రాలను టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి సీనియర్ నాయకులు అబ్రబోయిన స్వామి, అనంతరెడ్డి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి పట్టణాధ్యక్షుడు సీతారామ్ మధు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధారెడ్డి నాయకులు శంకర్ రెడ్డి నర్సారెడ్డి నగరపు నర్సింలు బత్తిని సిద్ధ రాములు నహీం సుధాకర్ పులమైన రమేష్ కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాబోయ్ రికార్డింగ్ సీ సీ కెమెరాలు

లాగిన్ పాస్వర్డ్ ముగ్గురు ప్రజాప్రతినిధుల చేతుల్లో..?

-ఎవరితోనైనా మాట్లాడితే వెంటనే ఫోన్లు..

-భయంకరంగా మారిన సీసీ కెమెరాల వివాదం..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 01 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపాలిటీలో అవినీతి జరగకుండా ఏర్పాటు చేసిన రికార్డింగ్ సీ సీ కెమెరాలు వివాదాస్పదంగా మారాయి. అవినీతి విషయం పక్కనబెడితే మున్సిపాలిటీలో అధికారులు, సిబ్బంది ఎవరితో మాట్లాడిన, ఏ సంఘటన జరిగిన వెంటనే ఫోన్ కాల్స్ వస్తున్నాయని అధికారులు, సిబ్బంది వాపోతున్నారు. సీక్రెట్ గా ఉండవలసిన సీసీ కెమెరాల లాగిన్, పాస్వర్డ్ ముగ్గురు ప్రజాప్రతినిధుల చేతుల్లో కి ఎలా వెళ్లాయని విస్మయానికి గురవుతున్నారు. కార్యాలయంలో ఎవరితో మాట్లాడాలన్నా జంకుతున్నారు. ఇంటి విషయాలు భార్య, ఆడపడుచులతో మాట్లాడాలన్న కెమెరాలకు భయపడి బయటకు వచ్చి ఫోనులో మాట్లాడవలసిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. కార్యాలయానికి సిసి కెమెరాలు అవసరమే కానీ రికార్డింగ్ కెమెరాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, క్షణమోక యుగం ల మారిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంప్యూటర్లో చేసే పనిని సైతం ప్రజా ప్రతినిధులు మానిటరింగ్ చేస్తున్నారని, ఇలాగైతే ఎలా పని చేసుకునేదని హైరానా పడుతున్నారు.

## ఎవరా ముగ్గురు..?

రికార్డింగ్ సీ సీ కెమెరాల లాగిన్ పాస్వర్డ్ మార్చిన వెంటనే ముగ్గురు ప్రజాప్రతినిధులకు ఎలా తెలిసిపోతుందని అధికారులు, సిబ్బంది లబోదిబోమంటున్నారు. ఈ కెమెరాల వెనుక కార్యాలయం సిబ్బంది హస్తమే ఉంటుందని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ రికార్డింగ్ సిసి కెమెరాలతో మున్సిపల్ కార్యాలయానికి ఉపయోగం ఉందో లేదో తెలియదు గాని చిచ్చు మాత్రం పెడుతున్నాయని చెప్పుకుంటున్నారు. చిచ్చు పెడుతున్న రికార్డింగ్ సిసి కెమెరాలను ఇప్పటికైనా తొలగించి ముగ్గురు ప్రజా ప్రతినిధుల నుండి విముక్తిని ప్రసాదించాలని మున్సిపల్ కార్యాలయం సిబ్బంది వేడుకుంటున్నారు.

# చేనేత కార్మికులకు సన్మానం

-చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్ చేన్న రవికుమార్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్మే 01 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, అంతర్జాతీయ మే డే సందర్భంగా చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్ చెన్న రవికుమార్ చేనేత సహకార సంఘం అకౌంటెంట్ రేగుల గంగాధర్, సేల్స్ మ్యాన్ హజారి గంగా మోహన్, డిజైనర్ మాటేటి సత్యనారాయణ, కోసెల్స్ మాన్ మాడ విట్టల్ లకు చేనేత కార్మికులు నేసిన వస్త్రాలతో శుక్రవారం ఘనంగా సన్మానించి మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల మెరుగైన జీవితాల కోసం, ప్రతి శ్రామికుడికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# మేడే కార్మిక దినోత్సవ సందర్భంగా టీఎన్టీయూసీ కార్యాలయంలో ఎగిరిన ఎర్ర జెండా




**బెల్లంపల్లి మే 01 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయం ముందు 140వ అంతర్జాతీయ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణి రామ్ సింగ్ మాట్లాడుతూ...మేడే పోరాట స్ఫూర్తితో బలమైన కార్మిక,కర్షక ఉద్యమాలు నిర్మిద్దామని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 29 గా కుదించి తరువాత నాలుగు లేబర్ కోడ్లు లూగా మారుస్తూ కార్మికులను కట్టు బానిసలు లాగా చేసే కుట్ర కు పూనుకున్నదని అన్నారు. 8 గంటల పనికి బదులుగా 12 గంటలు పని చేస్తే విధానాన్ని తీసుకువచ్చి కార్పోరేట్ బహుళజాతి సంస్థలకు అనుగుణంగా కొమ్ముకాస్తున్నదని అలాగే రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతులకు మోసం చేసిందన్నారు. అది శ్రమజీవుల మధ్య ఐక్యతపై దాడి చేస్తుందన్నారు. కార్మిక వర్గం ఇటువంటి విభజన విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు చేయవలసిందిగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిత్యవసర వస్తువులు పెట్రోల్,డీజిల్ ధరలను పెంపు వంటి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ ఔట్సోర్సింగ్ స్కీం రంగాల కార్మికుల వేతనాలపై జీవోలను గెజిట్ చేసి రెగ్యులరైజ్ చేయాలని,కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోల్ ఇండియాలో హైపవర్ వేతనాలు కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలో కూడా హై పవర్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి ఇవ్వకుండా ప్రభుత్వమే కొనసాగించాలని సింగరేణి బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వారికి ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నేరుగా సింగరేణి సంస్థకి ఇవ్వాలని కొత్త బొగ్గులాకులను తెరిచి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సింగరేణికి రావలసిన 46వేల కోట్ల బకాయాలను జెన్కో ట్రాన్స్కోఎన్టిపిసి విద్యుత్ సంస్థలు సింగరేణి సంస్థకు వెంటనే చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారసత్వపు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని పెండింగ్ సమస్యల పరిష్కారం కూడా వెంటనే పరిష్కరించాలని లేకపోతే టిఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణిలో సమ్మె తప్పదని అయన హెచ్చరించారు. మేడే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సింగరేణి కాలరీస్ లేబర్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణి రామ్ సింగ్,టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఓ. జీవరత్నం,బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి,మందమరి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడిపల్లి శంకర్, బొల్లు మల్లయ్య,గజ్జె దుర్గయ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు,గైని తిరుపతి,మాదాసి గోపాల్,బి. సత్యనారాయణ,తోటపల్లి శంకర్,కె. నారాయణ,పుల్లూరి పోశం,ఎం. వెంకటస్వామి,ఎస్ఎస్.పాండే,పి.రాము, ఎస్.కె అజ్గర్ పాషా,యం.రాజా తదితరులు పాల్గొన్నారు...

# సీపీఐ ఆధ్వర్యంలో ఘణంగా మేడే ఉత్సవాలు





**బెల్లంపల్లి మే 01 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం 141వ మేడే కార్మిక దినోత్సవాన్ని కామ్రేడ్ బాసెట్టి గంగారంలో విజ్ఞాన భవనంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి పతాకావిష్కరణ చేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ..ఈ రోజు చికాగో అమరవీరులు 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని కోసం తమ ప్రాణలను కూడా లెక్కచేయకుండా త్యాగశీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని దీనికి తాము వ్యతిరేకం అన్నారు. కార్మికుల హక్కుల కొరకు తాము పోరాటం చేస్తామని,ప్రజల జీవన విధానంపై భారాన్ని మోపే పద్ధతులను మార్చుకోవాలని ప్రజలకు అన్యాయం చేస్తే సహించబోమని,భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 141 వ మేడే (కార్మిక దినోత్సవం) దినోత్సవాన్ని కామ్రేడ్ బాసెట్టి గంగారం లో విజ్ఞాన భవనంలో చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి గారు పతాకావిష్కరణ చేశారు పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ ఈరోజు చికాగో అమరవీరులు 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని కోసం తమ ప్రాణలు త్యాగశీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని దీనికి తాము వ్యతిరేకం అన్నారు. కార్మికుల హక్కుల కొరకు తాము పోరాటం చేస్తామని,ప్రజల జీవన విధానం పై భారాన్ని మోపే పద్ధతులను మార్చుకోవాలని ప్రజలకు అన్యాయం చేస్తే సహించబోమని,భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో వివిధ వార్డుల్లో తమ కామ్రేడ్స్ చేతులమీదుగా మేడే పతాకావిష్కరణ గావించారన్నారు. భగత్ సింగ్ విగ్రహం దగ్గర నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్,రైల్వే స్టేషన్ లో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ,శాంతిఖనిలో గౌతూరి కిష్టయ్య, తొమ్మిదవ వార్డు రైల్వేస్టేషన్లో అక్కేపల్లి బాపు,26వ వార్డులో కాసిపేట స్వర్ణలత, పాత బస్టాండ్ లో బొల్లం తిలక్ అంబేద్కర్,అశోక్ నగర్ లో జూపాక కొమురయ్య,సింగరేణి హాస్పిటల్ లో డా.శ్రీధర్ ప్రతావిష్కరణ చేశారు. అనంతరం సింగరేణి ఏరియా హాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగిందన్నారు...

# మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

చికాగో అమర వీరులకు జోహార్లు అర్పించిన మాదిగహక్కుల దండోరా నాయకులు

డా.బీఆర్ అంబేడ్కర్ మేడే ను జరుపుకుందాం





**బెల్లంపల్లి మే 01 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం బెల్లంపల్లిలోని డా.బీఆర్ అంబేడ్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా మేడే వేడుకలను మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ కుమార్, జిల్లాఅధికార ప్రతినిధి గోగర్ల శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్,జిల్లా ఎస్సిఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అయన మాట్లాడుతూ..శ్రమ దోపిడీపై తిరుగుబాటు మేడే కార్మిక హక్కుల శంఖారావం మేడే,వర్గ పోరాటానికి పొద్దుపొడుపు మేడే,ఈ మేడే శ్రమజీవులైన కార్మికుల పండగ దినం ఈ మేడే అన్నారు. దశాబ్దాలుగా కార్మికులు కట్టు బానిసలుగా జీవతం గడిపిన కాలం 19వ శతాబ్దం చివరలో శ్రామిక ప్రజానీకం తమ యాజమాన్యం ఉక్కు పాదాల కింద నలుగుతున్న రోజులు శ్రామిక విప్లవంతో మనుషులే యంత్రాలుగా మారిన పరిస్థితి,చట్టాలు లేవు,హక్కులు లేవు,అత్యంత అభద్రత పరిస్థితుల్లో రోజుకు 14 గంటల నుండి 16 గంటల పని దినాలు ఉండేవన్నారు. ఆ సమయంలో సోషలిజం పురుడు పోసుకున్నది మార్క్స్ ఏంగిల్ ఆధ్వర్యంలో 1885 మే 1వ తేదీన చికాగో నగరంలోని హే మార్కెట్ ప్రాంతంలో 8 గంటల పని దినం కోసం లక్షలాది మంది కార్మికులు ఆందోళనకు దిగారన్నారు. మళ్ళీ మే3వ తేదీన చికాగో లోని మేథార్మికలో 3 లక్షల మంది కార్మికులు ఆందోళనకు దిగారన్నారు. ఆ సమయంలో వారిపై పోలీసులు జరిపిన కాల్పుల్లో వందలాది మంది కార్మికులు అమరులు అయినరని,కార్మిక హక్కుల కోసం అమరుల రక్తం నుండి పుట్టిన స్లోకన్ మేడే అని అన్నారు. దీనికి గుర్తుగా ప్రతి ఏటా అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 1న మేడే వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో మన భారత దేశంలో మొట్టమొదటి సారి కార్మికుల హక్కుల కోసం గళం విప్పిన నాయకుడు మహాత్మా జ్యోతిరావు పూలే శిష్యుడు నారాయన్ మేఘాజి లోకండే,జర్నలిస్ట్ ఆయన ముంబాయ్ లో మిల్లు కార్మికులతో కలిసి సంఘాన్ని ఏర్పాటు చేసి యాజమాన్యానికి నిరసనలు తెలియజేశారున్నారు. అందులో కొన్ని హక్కులను సాధించారు కూడా,అవి ఆదివారం సెలవు దినం,ప్రతి రోజు మధ్యాహ్నం అర్ధ గంట విరామం,లాంటివని గుర్న?చేశారు. అఖండ ప్రజా స్వామ్యన్ని భారత దేశాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత,పరమ పూజ్య,భారత రత్న అంబేద్కర్ కి,మేడేతో,శ్రామిక ప్రజానీకంతో విడతీయాలని బంధం ఉందనిఅన్నారు. శ్రామిక వర్గానికి డా.బీఆర్ అంబేద్కర్ ఎన్నో హక్కులను కల్పించారు అని అందులో ముఖ్యంగా శ్రామికులకు 14 గంటల పని దినాల నుండి 8 గంటలకు తగ్గించారు. ప్రావిడెడ్ ఫండ్,పెన్షన్ హక్కులు వంటి కీలక సౌకర్యాలు ఏర్పాటు.టీ.ఏ.డీ.ఏ.మెడికల్ లీవ్ లాంటి ప్రయోజనాలను కార్మిక బీమా పథకం,శ్రామికుడి భవిష్యత్తుకు బరోసా కల్పించారన్నారు. మన బొగ్గు గనులల్లో భద్రత బిల్లు,ప్యాక్టరీల సవరణ బిల్లు,మైకా గనుల సంక్షేమం,గనుల్లో ప్రసూతి ప్రయోజనాలవంటి అనేక చట్టాలను రూపొందించి.స్త్రీలకు పురుషులతో సమానంగా వేతనాలు కల్పించడం.శ్రామిక కార్మికులకు హౌసింగ్, ఆరోగ్య బిల్లుల ద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ ఈ చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా,కోట్లాది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాయని,ఈ రోజు మనకు హక్కులు సమాన వేతనాలు,పని గంటల పరిమితులు ఉన్నాయంటే అవన్నీ డా.బీఆర్ అంబేద్కర్ దూర దృష్టికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో కోళ్ల రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కళ్లెపల్లి నవీన్ నియోజకవర్గ అధ్యక్షుడు,ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షుడు,వేముల మల్లేష్ పట్టణ కోశాధికారి,దాసరపు తిరుపతి పట్టణ సీనియర్ నాయకులు,భోగే రాజయ్య పట్టణ సీనియర్ నాయకులు,నాథరి భీమయ్య సీనియర్ నాయకులు,రాసపెల్లి శంకర్ సీనియర్ నాయకులు,పల్లె రమేష్ సీనియర్ నాయకులు,ఆరేపెల్లి నరేష్ సీనియర్ నాయకులు,రామగిరి రాయలింగు సీనియర్ నాయకులు,ఎల్కాపెల్లి మహేష్ సీనియర్ నాయకులు,బేజాల సంపత్ సీనియర్ నాయకులు,పులిపాక రామకృష్ణ,రామగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

# స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం...

టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. లికామారెడ్డి పట్టణంలో స్మశాన వాటిక అభివృద్ధికి ముందుకు వచ్చిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కామారెడ్డి పట్టణంలో వైకుంఠదామం నిర్మాణం కోసం కొత్తగా డి.పి.ఆర్ తయారు చేసి ఎస్టిమేట్ వేయించాల్సిన్నరు. స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సుభాష్ రెడ్డి వైకుంఠ దామం నిర్మాణంకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కామారెడ్డి అభివృద్ధికి సేవ చేసేందుకు ముందుకు వచ్చే వారికి స్వాగతం పలుకుతామన్నారు. కామారెడ్డి సదర్ సంఘం పెద్దలతో ఈవిషయంలో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసుకొని వైకుంఠధామం అభివృద్ధి చర్యలు తీసుకోవాలన్నారు. గత మున్సిపల్ పాలకవర్గం హయాంలో టుఫిట్ కో ఫండ్ నుంచి కోటి రూపాయలు విడుదల కాగా, సంబంధించిన అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. కామారెడ్డి పట్టణ పరిధిలో ఉన్న అన్ని కుల సంఘాలు, సదరు సంఘాలు, ప్రతినిధులతో మాట్లాడి వైకుంఠ దామం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సేవా కార్యక్రమం ద్వారా ముందుకు వస్తున్న తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారిని స్వయంగా కలిసి అభినందిస్తామన్నారు. దీనికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ నుండి (లిఎన్ సి సి) ఇప్పించడానికి అవసరమైతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , పిసిసి బొమ్మ మహేష్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి (ఎన్ ఓ సి) ఇప్పిస్తామని టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. కామారెడ్డి ఎమ్మెల్యే రెండున్నర సంవత్సరాలుగా అభివృద్ధిపై శ్రద్ధ కనపరచడం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ గడ్డమీది మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరు సుధాకర్, క్రిడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు జమీల్, చాట్ల వంశీ, సలీం, కాంగ్రెస్ నాయకులు రంగా రమేష్ గౌడ్, మెహర్ బాబా గౌడ్, నర్సుల మహేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559